




కర్నూలులో సభా వేదికపై ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎం



సభా ప్రాంగణంలో జాతీయ జెండాల రెపరెపలు



మహిళల ఉత్సాహం

## కర్నూలు గడ్డపై
# దేశాధినేత

జనం.. ప్రభంజనం.. న'మోదీ'జనం.. కర్నూలు గడ్డపై కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన ప్రధాని మోదీ సభ సూపర్ సక్సెస్‌గా నిలిచింది. 20 రోజులుగా మోదీ పర్యటన ఏర్పాట్ల ఫలితంగా 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' బహిరంగ సభ విజయవంతం కావడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన నేతగా ఎదుగుతున్న ప్రధాని నరేంద్ర మోదీ కోసం ప్రజలు వెల్లువలా తరలివచ్చారు. సుపరిపాలన పేరుతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న విజనరీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో మహిళలు కందనవోలు వైపు అడుగులు వేశారు. డిప్యూటీ సీఎం, అభిమాన హీరో పవన్ కల్యాణ్‌ను చూసేందుకు వచ్చిన యువత కేరింతలు, కోలాహలం మరో వైపు.. వెరసి ఓర్వకల్లు మండలం నన్నూరులో నిర్వహించిన ప్రధాని సభ విజయవంతమైంది. మహిళలు, యువతతో పాటు వృద్ధులు కూడా తమ అభిమాన నేతలను చూసేందుకు తరలివచ్చారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు, భద్రతలో కేంద్ర బలగాలు... ఇలా ఎవరికి వారు తమ విధులను బాధ్యతగా నిర్వహించడంతో సభ సాఫీగా సాగింది. ఇదే క్రమంలో ప్రధాని మోదీ రాష్ట్రంతో పాటు రాయలసీమకూ వరాలజల్లు కురిపించారు. అందులోనూ కర్నూలుకు తన పూర్తి సహకారం ఉంటుందంటూ భరోసానిచ్చారు. 'సౌరాష్ట్రే సోమనాథ.. శ్రీశైలే మల్లికార్జున..' అంటూ మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించగా... మధ్యలో మహానందీశ్వర స్వామి, అహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలంటూ ప్రసంగించారు. ఇదిలా ఉండగా ఆంగ్లేయుల పాలిట సింహస్వప్నంగా నిలిచిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు తమ ప్రసంగాల్లో ప్రస్తావించారు. ఉయ్యాలవాడ పేరు వినగానే ప్రజలు హర్షధ్వానాలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు.



శ్రీశైలంలో ప్రధాని మోదీకి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు



ప్రధాని సభకు ఉత్సాహంగా వచ్చిన మహిళలు

ప్రధాని మోదీ పర్యటన వార్తలు 4,5, మెయిన్‌లో...



శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రంలో ప్రధాని మోదీ



కర్నూలులో ప్రజలకు అభివాదం



ప్రచార కార్యక్రమాలపై రూపొందించిన పుస్తకాన్ని ప్రధాని మోదీకి అందజేస్తున్న మంత్రి నారా లోకేశ్

**సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్**
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము: నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001.
ఇ-మెయిల్ ఐడి: crmd@cityunionbank.in,
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

**SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం ప్రకటన**

రుణగ్రహీతలు/హామీదారులు : నం. 1) Mr. నాతడ్ సలీమ్ బాషా, తండ్రి. నాతడ్ దాదా హయత్, ఇం.నం. 11-249, జిమ్‌ఖానవాడి, మెహతర్ మస్జిద్ సమీపాన, ఆదోని, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518301. నం. 2) శ్రీమతి కనీస్ ఫాతిమా, భర్త ఎస్. సలీమ్ బాషా,ఇం.నం. 11-249, జిమ్‌ఖానవాడి, మెహతర్ మస్జిద్ సమీపాన, ఆదోని, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518301. నం.3) శ్రీ ఎస్.రఫీక్ అహ్మద్, తండ్రి. నాతడ్ దాదా హయత్, ఇం.నం. 11-249, జిమ్‌ఖానవాడి, మెహతర్ మస్జిద్ సమీపాన, ఆదోని, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518301 వారి నుండి 23.07.2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏమేని ఇతర బకాయితో కలిపి 22.07.2025 నాటికి రూ.11,38,092/- (రూపాయలు పదకొండు లక్షల ముప్పై ఎనిమిది వేల తొంభై రెండు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖాపెట్టిన స్థిరాస్తి
(శ్రీ ఎస్. రఫీక్ అహ్మద్, తండ్రి నాతడ్ దాదా హయత్ కు చెందిన ఆస్తి)

ఆదోని సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కర్నూల్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఆదోని మండలంలోని ఎల్‌పి నం. 484/1984, స.నం.344 లోని మండిగిరి గ్రామం సదాపురం గ్రామ పంచాయతీవద్ద గల వెంకటాద్రి నగర్ లోని సైట్-బి, ప్లాట్ నం. 98 ఇంటి స్థలం యావత్తు.సరిహద్దులు: తూర్పు: 50 అ.వెడల్పుగల కాలనీ రోడ్, పశ్చిమం& దక్షిణం: స.నం.344, సైట్-ఎ భూమి. ఉత్తరం: ప్లాట్ నం.99, కొలతలు:తూర్పు- పశ్చిమం నార్తర్న్ వైపు: 60 అ. లేదా 18.29 మీ.,తూర్పు- పశ్చిమం సౌతర్న్ వైపు: 68 అ. లేదా 20.73 మీ., ఉత్తరం- దక్షిణం ఈస్టర్న్ వైపు: 40 అ. లేదా 12.19 మీ. ఉత్తరం- దక్షిణం వెస్టర్న్ వైపు: 7.50 అ. లేదా 2.28 మీ. మొత్తం ఏరియా: 168.88 చ.గలు

**రిజర్వు ధర: రూ. 10,00,000/-**
(రూపాయలు పది లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

| రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది : | ప్రదేశం |
|---|---|
| 12-11-2025 | సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఆదోని శాఖ, 79/1A,ESI. హాస్పిటల్ రోడ్, ఎన్‌టిఆర్ స్టాచ్యూ వెనుక, ఆదోని - 518301 టెలిఫోన్ నం. 08512-222611, సెల్ నం. 9393098158 |

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం పునః నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఆదోని శాఖ, 79/1ఎ,ఇఎస్ఐ హాస్పిటల్ రోడ్, NTR స్టాచ్యూ వెనుక, ఆదోని - 518301వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం. 08512-222611,సెల్ నం. 9393098158. లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏమేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 15.10.2025 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్: www.cityunionbank.com



## డ్రోన్ హబ్‌గా కర్నూలు

- ఉయ్యాలవాడ, గాడిచర్ల స్ఫూర్తి మరవలేనిది
- కర్నూలు సభలో ప్రధాని నరేంద్ర మోదీ
- త్వరలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు
- ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్ పెట్టుబడులకు స్వర్గధామం

4లో






## బీసీ గురుకుల పాఠశాల తనిఖీ

- నాణ్యత లేని సరుకులపై మంత్రి సవిత ఆగ్రహం

వెల్దుర్తి టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): వెల్దుర్తిలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలను బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆకస్మికంగా గురువారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో సరుకులు నాణ్యత లేకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా ఆమె పాఠశాలలో కల్పిస్తున్న వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పాఠశాలకు సొంత భవనం, మైదానం ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు ఆమె స్పందిస్తూ ఈ విషయంపై పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు తమ దృష్టికి తెచ్చారని, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఆమె స్టోర్ రూంను పరిశీలించారు. అందులో ప్రతి వస్తువు నాణ్యత లోపించడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు అందించే గుడ్డు కేవలం పూర్తి చిన్న సైజు ఉండటంతో ఆమె స్వయంగా గుడ్లను తూకం వేశారు. 40గ్రాముల గుడ్డు రావడంతో గుడ్లతో పాటు సరుకులను పరీక్షకు పంపించాలని మంత్రి సవిత పీఏకు సూచించారు. అలాగే స్టాఫ్ రిజిస్టర్, గోడౌన్ స్టాక్ రిజిస్టర్ అందుబాటులో లేకపోవడంతో ఇందుకు ఆమె రిజిస్టర్ బుక్‌లో కంప్లైంట్ రాశారు. కళాశాలలోని ప్రతి వస్తువును, ప్రతి రూమ్‌ను, భోజనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్‌గౌడు, బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడుతో మాట్లాడుతూ స్థానిక టీడీపీ లీడర్లు పాఠశాలపై దృష్టి సారించాలని, వాటి వల్ల నిర్వహణ అభివృద్ధి చెందుతుందని సూచించారు.



పరిశీలిస్తున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



### విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి


4లో

### విషాదం నింపిన విహారయాత్ర

- గాజులదిన్నె ప్రాజెక్టు నీటిలో పడి ఇద్దరు మృతి
- ఒకరి మృతదేహం లభ్యం..

5లో

## ప్రధాని పర్యటన హైలెట్స్





కర్నూలు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి):

- ప్రధాని మోదీ నంద్యాల జిల్లా శ్రీశైలానికి చేరుకుని జ్యోతిర్లింగం, శక్తిపీఠ క్షేత్రాలు దర్శనం అనంతరం 2:35 గంటలకు కర్నూలు నగరం రాగమయూరి గ్రీన్‌హిల్స్‌లో సభా ప్రాంగణం దగ్గర హెలీప్యాడ్ చేరుకున్నారు.
- 2:40 గంటలకు చంద్రబాబు, పవన్ కలిసి రోడ్‌షో నిర్వహించారు
- సభకు వచ్చిన ప్రజలు జయహో..జయహో.. అంటూ జాతీయ జెండాలు ఊపుతూ ఉత్సాహంతో పరవశించారు
- 2:48 గంటలకు మంత్రి నారా లోకేశ్, టీజీ భరత్, పయ్యావుల కేశవ్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని వేదికపైకి చేరుకున్నారు.
- 2:53 గంటలకు గవర్నర్ అబ్దుల్ నజీర్ వేదికపైకి చేరుకున్నారు. ఆ తరువాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వేదికపైకి వచ్చారు. ఆయన రాగానే జనసైనికుల కేరింతలు, హర్షధ్వానాలతో సభా ప్రాంగణం మారుమోగింది.
- ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు వేదికపైకి రాగానే ఒక్కసారిగా జాతీయ జెండాలు ఊపుతూ మోదీ.. మోదీ అంటూ సభా ప్రాంగణం మారుమోగింది. చంద్రబాబు మరింత ఉత్సాహపరుస్తూ మోదీ.. మోదీ అంటూ గట్టిగా నినదించాలని అన్నారు.
- ప్రధాని మోదీని చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు సన్మానించి పరమేశ్వరుడి జ్ఞాపికను అందజేశారు.
- వేదికపైన ఉన్న మంత్రి లోకేశ్‌ను ప్రధాని మోదీ పిలిచి ఓ పుస్తకం ఇచ్చారు.
- మహిళలు, రైతులు, విద్యార్థులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు
- ప్రధాని మోదీ సోదరా.. సోదరిమణులు అంటూ తెలుగులో ప్రసంగం మొదలు పెట్టారు
- 3:43 గంటలకు ప్రసంగం మొదలు పెట్టిన ప్రధాని మోదీ 4:17 గంటలకు ముగించారు
- మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 4:25 గంటల వరకు ప్రధాని సభ జరిగింది. అయితే.. 12 గంటలకే సభికులను గ్యాలరీలోకి పంపించారు. సభ ముగిసే వరకు ఎలాంటి ఆహారం ఇవ్వకపోవడంతో పలువురు ఇబ్బందులు పడ్డారు.



సభకు వేలాది బస్సులు ఇలా...

పొలాల వెంబడి పరుగులు



## కర్నూలు పౌరుషాల గడ్డ : మంత్రి నారా లోకేశ్



కర్నూలు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కర్నూలు పౌరుషాల గడ్డ అంటూ ప్రసంగం మొదలు పెట్టారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పౌరుషాలకు పేరుగాంచిన సీమ బిడ్డ కర్నూలు జిల్లా ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు అంటూ గత వైభవాన్ని గుర్తు చేశారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రధాని మోదీ, ఎన్డీఏ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని వివరించారు



# నమో.. శివ





నంద్యాల/ శ్రీశైలం/ ఆత్మకూరు, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ గురువారం శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్నారు. ముందుగా సున్నిపెంట హెలిప్యాడ్ వద్ద ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ సునీల్ షెరాన్ ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి ప్రధాని కాన్వాయ్ శ్రీశైల మల్లన్న క్షేత్రానికి రోడ్డు మార్గాన చేరుకుంది. కార్యక్రమంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ పాల్గొన్నారు.

### ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రధాని నరేంద్ర మోదీకి ఆలయ ప్రధాన అర్చకులు వీరన్నస్వామితో పాటు పలువురు అర్చకులు, వేద పండింతులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మల్లికార్జున స్వామికి జ్యోతిర్లింగానికి ఏక వార రుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన, పంచామృతాలతో ప్రత్యేక పూజలు చేశారు. భమ రాంబదేవికి ఖడ్గమాల, కుంకమార్చన పూజలు చేశారు. మల్లిక గుండమ్మ దర్శనం చేసుకున్నారు. ఇదే క్రమంలో అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో ప్రధానికి వేద పండితులు వేదాశీర్వచనాలు ఇచ్చారు. అర్చక స్వాములు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. చివరికి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శేషవస్త్రాలు, స్వామి అమ్మవార్ల చిత్ర పటమును మోదీకి అందజేశారు. మొత్తంగా సుమారు 40 నిమిషాల పాటు మల్లన్న సేవలో మోదీ తరించారు.

- శ్రీశైలం ఆలయం వద్ద ప్రధానికి పూర్ణకుంభంతో స్వాగతం
- భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు ప్రత్యేక పూజలు
- వేదాశీర్వచనాలు అందించిన పండితులు, అర్చకులు
- తీర్థప్రసాదాలు, జ్ఞాపికలు అందజేత
- ఛత్రపతి శివాజీ స్ఫూర్తి కేంద్రం సందర్శన
- శివ సేవకులతో కాషాయమయమైన క్షేత్రం
- ప్రధాని మోదీ వెంట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- శ్రీశైలంలో మూడు గంటల పర్యటన
- పటిష్ట పోలీసు బందోబస్తు

### శివాజీ విగ్రహానికి పుష్పాంజలి

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో కలిసి మధ్యాహ్నం 12.35 గంటలకు ఛత్రపతి శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని మోదీ సందర్శించారు. ముందుగా శివాజీ దర్బార్, గోడలపై ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రపై శిల్పాలతో చిత్రీకరించిన చిత్రమాలికలను ఆసక్తిగా తిలకించి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి తెలియజేశారు. ఛత్రపతి శివాజీ స్ఫూర్తి కేంద్రం నిర్వాహకులను అభినందించారు. నిర్వాహకులు టీజీ వెంకటేష్, సుబ్బారెడ్డి కలిసి శివాజీ స్ఫూర్తి కేంద్రం జ్ఞాపికను అందజేశారు.

### వేలాది మంది శివసేవకులు..

ప్రధాని మోదీ రాకతో శ్రీశైలం భక్తులతో పాటు శివసేవకులు కాషాయ వస్త్రదారణలో నిండిపోయింది. పోలీసులు బారికేడ్లు వేసి అడ్డుగా లేకుండా అదుపుచేశారు. మోదీ సైతం నంది మండపం సర్కిల్ నుంచి గంగాధర మండపం వరకు రాగా అటుగా ఉన్న భక్తులు, వేలాది మంది శివసేవకులు హరహర మహాదేవ నినాదంతో హోరెత్తించారు. మోదీ సైతం వాహనంలో నుంచే అభివాదం చేశారు. ఆ ప్రాంతం సందడిమయంగా మారింది.

### 1,800 మంది పోలీసులతో బందోబస్తు

శ్రీశైలానికి మోదీ రాక నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశారు. సుమారు 1,800 మంది పోలీసులతో శ్రీశైలంలో భద్రత కట్టుదిట్టం చేశారు. ఎస్పీ సునీల్ షెరాన్, ఈగల్ ఐజీ ఆర్‌కే రవికృష్ణ, ఐపీఎస్ అధిరాజ్ సింగ్ రాణా పర్యవేక్షణలో మోదీ పర్యటన సాగింది. ఇదే క్రమంలో శ్రీశైలానికి వచ్చే భక్తుల వాహనాలు ఎక్కడికక్కడ ముందస్తుగా ప్రకటించి నిలిపివేశారు.

### మధ్యాహ్నం 2గంటలకు సున్నిపెంట..

ప్రధాని మోదీ శ్రీశైలంలో సుమారు మూడు గంటల పాటు పర్యటించారు. ఉదయం 10.51 గంటలకు మోదీ సున్నిపెంటకు వచ్చారు. 11గంటలకు భ్రమరాంబ అతిథిగృహానికి చేరుకున్నారు. 11.30 గంటలకు శ్రీశైల మల్లన్న దర్శనానికి బయలుదేరారు. 40 నిమిషాలు పాటు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి మధ్యాహ్నం 12.30గంటలకు ఛత్రపతి శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. మధ్యాహ్నం 2గంటలకు సున్నిపెంట హెలిప్యాడ్ నుంచి కర్నూలు(ఓర్వకల్లు)కు బయలుదేరి వెళ్లారు.

### సైడ్ లైట్స్

- ఓర్వకల్లు నుంచి సున్నిపెంటకు ప్రత్యేక విమానంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌తో కలిసి 10.52కు సున్నిపెంట హెలిప్యాడ్‌కు చేరుకున్నారు.
- అక్కడి నుంచి రోడ్డు మార్గాన ప్రత్యేక కాన్వాయ్‌లో ముగ్గురు వేర్వేరుగా భ్రమరాంబ అతిథిగృహానికి 11.02 గంటలకు చేరుకొని అరగంట విశ్రాంతి తీసుకున్నారు.
- 11.32 గంటలకు భ్రమరాంబ అతిథిగృహం నుంచి శ్రీశైల మల్లన్న క్షేత్రానికి బయలు దేరారు. నంది సర్కిల్ నుంచి గంగాధర్ మండపం మీదుగా దేవాలయం ప్రధాన ద్వారం వద్దకు 11.35కి చేరుకున్నారు.
- 11.40 గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు వీరన్నస్వామి రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.
- 11.45 గంటలకు ఆలయ ధ్వజస్తంభానికి నమస్కరించి స్వామివారి ఆలయంలో రత్నగర్భ గణపతికి పూజలు చేశారు.
- భ్రమరాంబదేవి అమ్మవారి ఆలయ దర్శనానికి కాలినడన వెళ్లే క్రమంలో అక్కడ ఉన్న సాధు సంతువులకు ప్రధాని మోదీ అభివాదం చేస్తూ దర్శనానికి వెళ్లారు.
- మధ్యాహ్నం 12.20 గంటలకు పూజల అనంతరం ఆలయ పుష్కరిణి మీదుగా ఛత్రపతి శివాజీ స్ఫూర్తి కేంద్రానికి 12.35 గంటలకు మోదీ సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి సందర్శించారు.
- మధ్యాహ్నం 12.55 గంటలకు శివాజీ స్ఫూర్తి కేంద్రం నుంచి భ్రమరాంబ అతిథిగృహానికి చేరుకొని, సుమారు 50 నిమిషాల పాటు సీఎం, డిప్యూటీ సీఎంలతో ఆలయాభివృద్ధి తదితర అంశాలపై చర్చించినట్లు తెలిసింది.
- 1.45 నిమిషాలకు అతిథిగృహం నుంచి సున్నిపెంట హెలిప్యాడ్‌కు ప్రత్యేక కాన్వాయ్‌లో వారు ముగ్గురు బయలుదేరారు.
- మధ్యాహ్నం 2 గంటలకు సున్నిపెంట హెలిప్యాడ్ నుంచి ఓర్వకల్లుకు ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్లారు.

## ఈ పెద్దమనిషి నాకు తెలుసు

- కోట్లను గుర్తు చేసుకున్న ప్రధాని మోదీ



ప్రధాని మోదీకి ఎమ్మెల్యేలు జయనాగేశ్వర్ రెడ్డి, కోట్ల, కేఈ శ్యాంబాబును పరిచయం చేస్తున్న సీఎం చంద్రబాబు

డోన్ టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా నన్నూరు గ్రీన్ హిల్స్ వద్ద జరిగిన సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ సభకు విచ్చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు వద్ద డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీకి కరచలనం చేసి స్వాగతం పలికారు. ఈ పరిచయం చేయగా... ప్రధానమంత్రి మోదీ చిరునవ్వుతో పెద్ద మనిషి నాకు బాగా తెలుసు కేంద్ర మంత్రిగా పని చేశారు కదా అంటూ అనడం గమనార్హం. అనంతరం ప్రధానమంత్రి ఆత్మీయతకు డోన్ ఎమ్మెల్యే కోట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ పర్యటన ప్రాంతీయ అభివృద్ధికి జోష్ నింపుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ కర్నూలు ప్రాంతంలో జరుగుతున్న కార్యక్రమాలపై ఎమ్మెల్యే కోట్ల సదుపాయాలు, తాగునీరు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానితో వివరించారు.

## ఆకట్టుకున్న మోదీ వస్త్రధారణ



భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్ల దర్శనార్థం శ్రీశైలానికి విచ్చేసిన ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్యాత్మికత ప్రతి బింబించేలా తన వస్త్రధారణ అందరిని ఆకట్టుకుంది. పంచెకట్టులో కాషాయపు రంగు శాలువను ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు కూడా పంచెకట్టులో కనిపించారు.

● ఆత్మకూరు, ఆంధ్రజ్యోతి

# డ్రోన్ హబ్‌గా కర్నూలు



- ఉయ్యాలవాడ, గాడిచర్ల స్ఫూర్తి మరవలేనిది
- కర్నూలు సభలో ప్రధాని నరేంద్ర మోదీ
- త్వరలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు
- ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్ పెట్టుబడులకు స్వర్గ ధామం
- సీఎం చంద్రబాబునాయుడు
- వెల్లువలా తరలివచ్చిన అశేష జనవాహిని
- 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' సభ సూపర్ సక్సెస్
- రాగమయూరి గ్రీన్‌హిల్స్ జనసంద్రం

కర్నూలు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కందనవోలు జన పరవళ్లలో పులకరించింది. దేశ, రాష్ట్ర పాలనాధీశులు కర్నూలు గడ్డపై సీమ పౌరుషాన్ని కొనియాడారు. జన సందోహాన్ని చూసిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, విద్య, ఐటీ శాఖ మంత్రి నారాలోకేశ్ ఆనందంతో పరవశించిపోయారు. జిల్లా యం త్రాంగం, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకుల సమష్టి కృషి కందనవోలు ఖ్యాతిని జాతీయస్థాయికి తీసుకెళ్లారు. సీఎం చంద్ర బాబు నాయకత్వంలోని కూటమి ప్రభత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా దేశంలోనే తొలిసారిగా కర్నూలు గడ్డపై నిర్వహించిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ సభ సూపర్ సక్సెస్ అయ్యింది. ఈకార్యక్రమానికి వేదిక అయినా రాగమయూరి గ్రీన్‌హిల్స్ జనసంద్రమైంది. పూల వర్షంతో కూటమి అతిరథ మహారథులను ముంచేశారు. సీమ సంప్రదయాలను ఇనుమడింపజేసే కళాప్రదర్శలు, సంస్కృతిక కార్యక్రమాలు కనువిందు చేశాయి. ఏ ఒక్కరికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించారు. విద్యుత్ షాక్‌తో ఓ యువకుడు మృతి చెందడం మినహా భారత ప్రధాని మోదీ హాజరైన భారీ బహిరంగ సభ గురువారం ప్రశాంతంగా.. దిగ్విజయంగా ముగియడంతో జిల్లా యంత్రాంగం, కూటమి నేతలు సంతోషంతో ఊపిరి పీల్చుకున్నారు. ప్రధాని మోదీ శ్రీశైలం విశిష్టత, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, గాడిచర్ల హరిసర్వోత్తమరావు స్ఫూర్తిని కొనియాడుతూ ప్రసంగం మొదలు పెట్టడంతో సభా ప్రాంగణం హర్షధ్వానాలతో మార్మోగింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాన్, యువనేత నారా లోకేశ్ ప్రసంగం కూటమి నేతల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది.

### సరికొత్త అధ్యాయనానికి నాంది

భారతదేశంలో సరికొత్త అధ్యాయనానికి కర్నూలు డ్రోన్ హబ్ నాంది పలుకుతుం దని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో డ్రోన్లు ఎంతో శక్తివంతంగా పనిచేసి సత్తా చాటాయని, అలాంటి డ్రోన్ల తయారీకి వేదికగా ఓర్వకల్లు కాబోతుందన్నారు. ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి ద్వారా రాయలసీమ ప్రాంతం పెట్టుబడులకు స్వర్గధామం అవతుందని గుర్తుచేశారు. జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన అహోబిలం నరసింహస్వామి, మహానంది నందీశ్వరుడు, శ్రీశైలం జ్యోతిర్లింగం, మంత్రాలయం రాఘవేంద్రస్వాములు ఆశీస్సులు ఆకాంక్షిస్తూ మొదలు పెట్టిన మోదీ ప్రసంగం సభికులను ఉత్సాహ పరిచింది. తొలి స్వాతంత్ర్య సమరయోదుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పౌరుషాన్ని, హరిసర్వోత్తమరావు స్ఫూర్తిని మోదీ కొనియాడడంతో ఆప్రాంతంపై ఆయనకు ఉన్న అనురాగాన్ని గుర్తుచేసింది.

### ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్‌తో...

కర్నూలుకు త్వరలోనే హైకోర్టు బెంచ్ రాబోతుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఓర్వకల్లు డ్రోన్ సిటీ భారతదేశానికి తలమానికం కాబోతుందని గుర్తుచేశారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్‌తో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది. ఫుడ్ ప్రాసెసింగ్, సిమెంట్ పరిశ్రమలు రాబోతున్నాయని సీఎం వివరించారు. సెమీ కండక్టర్, చిప్ తయారీకేంద్రంగా ఓర్వకల్లు మారుతుందన్నారు.

### ఘన స్వాగతం.. వీడ్కోలు

కర్నూలు, శ్రీశైలం పర్యటనలో భాగంగా జిల్లాకు వచ్చిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మకు జిల్లా నాయకులు ఘన స్వాగతం,వీడ్కోలు పలికారు. ఢిల్లీ నుంచి ఓర్వకల్లు విమానాశ్రయం చేరుకున్న ప్రధాని మోదీకి గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, రాష్ట్ర మంత్రి టీజీ భరత్, బీజీ జనార్ధన్‌రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కర్నూలు, నంద్యాల జిల్లాల అధ్యక్షులు పి.తిక్కారెడ్డి, మల్లెల రాజశేఖర్, జనసేన ఇన్‌చార్జి చింతా సురేశ్, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు గౌరు చరిత, కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, బొగ్గుల దస్తగిరి, బీవీ జయనాగేశ్వరరెడ్డి, కేఈ శ్యాంబాబు, డాక్టర్ పార్థసారథి, భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, గిత్తా జయసూర్య, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కేడీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, నందికొట్కూరు. ఆదోని, ఆలూరు, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జిలు గౌరు వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షినాయుడు, వైకుంఠం జ్యోతి, ఎన్.రాఘవేంద్రరెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షి, ఆదోని ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అక్కంతోట రామకృష్ణ, సీనియర్ నాయకుడు పురుశోత్తం రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ చైర్‌పర్సన్, కప్పట్రాళ్ల బొజ్జమ్మటీడీపీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి వెంకటరాముడు, కురవ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప తదితరులు స్వాగతం పలికారు.

# విద్యార్థులతో లోకేశ్ మమేకం

- జీఎస్టీ వ్యాసరచన పోటీల్లో విజేతలకు అభినందనలు
- విద్యార్థులను అభినందించిన గవర్నర్



కర్నూలు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రధాని పర్యటన నిమిత్తం కర్నూలు జిల్లాకు వచ్చిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థులతో కాసేపు మమేకమయ్యారు. 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై జిల్లాలో వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులను నారా లోకేశ్ అభినందించారు. ఆయనతో పాటు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కూడా విద్యార్థులను అభినందించారు. గురువారం జీఎస్టీ సభా వేదిక సమీపంలోని క్యాంపులో జీఎస్టీ 2.0 ప్రయోజనాలపై డ్రాయింగ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులు, ఉపాధ్యాయులు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి నారా లోకేశ్‌లను కలుసుకున్నారు. వారితో సరదాగా ముచ్చటించిన మంత్రి లోకేశ్ విజేతలను అభినందించారు. జీఎస్టీ 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాలని కోరారు. విద్యార్థులను కర్నూలు డీఈఓ శామ్యూల్‌పాల్ దగ్గరుండి మంత్రి లోకేశ్‌కు పరిచయం చేయించారు.



# విషాదం నింపిన విహారయాత్ర

- ఒకరి మృతదేహం లభ్యం.. మరొకరి కోసం గాలింపు



చెన్నారెడ్డి మృతదేహాన్ని బయటకు తీసుకొస్తున్న గజ ఈతగాళ్లు

**గోనెగండ్ల/ఎమ్మిగనూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి):** విహార యాత్రకు వెళ్లిన ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు గల్లంతు కాగా.. వీరిలో ఒకరి మృతదేహం లభ్యమైంది. మరొకరి ఆచూకీ లభ్యం కాలేదు. ఈ విషాద ఘటన గురువారం జరిగింది. వివరాలివీ.. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన శివ, బాబు, అస్లట్, ధనుంజయ్, శ్రీనాథ్, సాయిగణేశ్, చెన్నారెడ్డి(20), ఉదయ్‌కుమార్ ఎర్రకోట సెయింట్ జాన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ (ఏఐ) మూడో సంవత్సరం చదువుతున్నారు. వీరంతా కళాశాలకు వెళ్తున్నామని చెప్పి గాజులదిన్నె ప్రాజెక్టు సందర్శనకు వెళ్లారు. అక్కడ సంతోషంగా గడిపారు. అనంతరం మూడు గంటల సమయంలో భోజనం చేసి స్నానం చేయడానికి నాలుగో క్రస్ట్ గేట్ దగ్గరకు వెళ్లారు. అక్కడ నీటి విడుదల కొనసాగుతోంది. అక్కడికి వెళ్లిన వారిలో ముగ్గురు విద్యార్థులు చెన్నారెడ్డి, ఉదయ్‌కుమార్, శివ జారిపడ్డారు. శివ అనే విద్యార్థి ప్రాణాలతో బయట పడ్డాడు. ఉదయ్‌కుమార్, చెన్నారెడ్డి నీటిలో కొట్టుకుపోయి కింద ఉన్న నీటి గుంతలో కూరుకుపోయారు. గజ ఈతగాళ్లు గాలింపు చేపట్టారు. చెన్నారెడ్డి మృతదేహం లభ్యం కాగా.. ఉదయ్‌కుమార్ ఆచూకీ లభ్యం కాలేదు. చెన్నారెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



చెన్నారెడ్డి(ఫైల్)



ఉదయ్‌కుమార్

## మేమెలా బతకాలి దేవుడా..



విలపిస్తున్న చెన్నారెడ్డి తల్లిదండ్రులు

చెన్నారెడ్డి తల్లిదండ్రులు మౌలీశ్వరరెడ్డి, శకుంతలమ్మ బోరున విలపించారు. వీరికి కుమారుడు చెన్నారెడ్డి, ఇద్దరు ఆడపిల్లలు సంతానం. ఎమ్మిగనూరులోని వైఎస్ఆర్ సర్కిల్ నందు హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఒక ఏడాది పూర్తయితే బీటెక్ పూర్తవుతుందని, ఏదో ఒక ఉద్యోగం వస్తే తమను పోషిస్తాడని అనుకున్నామని, ఇలా దూరంగా వెళ్లిపోతాడని అనుకోలేదని కన్నీటి పర్యంతమయ్యారు. మౌలీశ్వర రెడ్డి నీటి మడుగులో దుకెందుకు వెళ్లగా అక్కడి వారు ఆయనను వారించారు.

### కాలేజీకి అని చెప్పి వెళ్లాడు

కాలేజీకి అని చెప్పి వెళ్లాడని.. ఇలా గల్లంతయ్యా డని ఎమ్మిగనూరుకు చెందిన ఉదయ్‌కుమార్ తల్లిదండ్రులు గోవిందు, రాధ బోరున విలపించారు. వీరికి ఇద్దరు కుమారులు కాగా.. చిన్న కుమారుడు ఉదయ్‌కుమార్ ఎర్రకోట బీటెక్ కళాశాలలో చదువుతున్నాడు. వీరు చేనేత పనులు చేస్తు జీవనం సాగించే వారు. గురువారం ఉదయం ఇంట్లో టిఫిన్ చేసి ఉదయ్‌కుమార్ అమ్మా కాలేజికి వెళ్లి వస్తానని చెప్పి బయలు దేరాడు. మధ్యాహ్నం మూడున్నర సమయంలో మీ వాడు గాజులదిన్నె ప్రాజెక్టు నీటిలో మునిగి పోయాడని ఫోన్ వచ్చిందని, ఇక్కడ మమ్మల్ని ఇక చూసుకునే వాడే లేడని మేము ఎవరి కోసం బతకాలి అంటూ కన్నీరుమున్నీరయ్యారు.

## ఎవరూ స్పందించలేదు..

నీటి ఉధృతిలో తమ కళ్ల ముందే తమ స్నేహితులు కొట్టుకుపోయారని, కాపాడాలని అక్కడున్న వారిని వేడుకున్నా స్పందించలేదని స్నేహితులు రోదించారు. మా రోదనలు వారి మనసులను కరిగించలేదేమో అని, ఆ సమయంలో సహాయం చేసి ఉంటే తమ స్నేహితులు బతికి ఉండేవారేమో మరి అని కన్నీటి పర్యంతమయ్యారు.

### అదొక మృత్యు గుంత

**గోనెగండ్ల:** గాజులదిన్నె ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల దగ్గర ఉన్న నీటి గుంత మృతు కుహరంగా మారింది. నీటి విడుదల చేసిన ప్రతి సారి ఒకరిద్దరు ఆ గుంతలోపడి మృతి చెందుతూనే ఉన్నారు. మూగేళ్ల క్రితం కోడుమూరు కు చెందిన గొల్ల సుధాకర్(22) అనే యువకుడు సెల్ఫీ కోసం వెళ్లి నీటి లో చెప్పులు పడిపోవడంతో నీటిలోకి దిగడంతో కొట్టుకుపోయాడా. మూగజీవాలు కూడా అందులో పడి మృతి చెందాయి. ఈ నీటి గుంత క్రస్ట్ గేట్ల నుంచి వచ్చే నీటి ఉధృతికి గుంత పెద్దదిగా మారి ప్రమాదకంగా ఉంది. దీని లోతు దాదాపు రెండు విద్యుత్ స్థంభాల పొడవు ఉంటుందని జాలర్లు చెబుతున్నారు. ఈ ప్రదేశం వైపు ఎవరూ వెళ్లకుండా చూడాలని అధికారులను కోరుతున్నారు.

### గుండెపోటుతో మరో విద్యార్థి..



అబ్దుల్ రహమాన్(ఫైల్)

**ఎమ్మిగనూరు:** పట్టణానికి చెందిన ఓ విద్యార్థి గురువారం గుండెపోటుతో మృతి చెందారు. వివరాలివీ.. పట్టణంలోని గంగమ్మబావి ప్రాంతంలో నివసిస్తున్న ఫరూక్ చిన్న కుమారుడు అబ్దుల్ రెహమాన్(20) ఎర్రకోట ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ నాలుగో ఏడాది చదువుతున్నాడు. గురువారం యథావిధిగా కళాశాలకు వెళ్లాడు మధ్యాహ్నం భోజనం చేసిన తరువాత కళ్లుతిరుగుతున్నాయని కుప్పకూలిపడిపోయాడు. తోటి విద్యార్థులు, కళాశాల సిబ్బంది వెంటనే చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యంలో మృతి చెందాడు. కాగా అబ్దుల్ రెహమాన్‌కు చిన్న వయస్సులో గుండె ఆపరేషన్ జరిగినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే గుండెపోటు వచ్చి ఉంటుందని కళాశాలలో చర్చించుకుంటు న్నారు. బీటెక్ పూర్తి అయితే తమ కష్టాలు తొలగిపోతాయని భావించిన తల్లిదండ్రులు కుమారుడి అకాల మృతితో శోకసంద్రంలో మునిగిపోయారు. ఒకే రోజు ముగ్గురు విద్యార్థులు మృతి చెందటం కళాశాలలో విషాదం అలుముకోగా విద్యార్థుల కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.




ప్రమాదం చోటుచేసుకున్న నీటి గుంత ఇదే

## 'కర్నూలు ఉత్సవ్'కు సహకరిస్తాం



గుమ్మడి గోపాలకృష్ణను సన్మానిస్తున్న కళాక్షేత్రం ప్రతినిధులు

**కర్నూలు కల్చరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి):** టీజీవీ కళాక్షేత్రం ఆధ్వర్యంలో నవంబర్ 1 నుంచి వారం పాటు నిర్వహించనున్న 'కర్నూలు ఉత్సవ్'కు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ అన్నారు. గురువారం కర్నూలుకు వచ్చిన ఆయన గురువారం సాయంత్రం టీజీవీ కళాక్షేత్రాన్ని సందర్శించారు. కళాక్షేత్రం అధ్యక్షుడు, పత్తి ఓబులయ్య, కళాకారులు గుమ్మడి గోపాలకృష్ణను సన్మానించి వినతి పత్రం అందజేశారు. మంత్రి కందుల దుర్గేష్, మంత్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకొని ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. కార్యదర్శి సి. యాగంటీశ్వరప్ప, ఉపాధ్యక్షుడు మహ్మద్ మియా, సభ్యులు సంగా ఆంజనేయులు, టీవీ శ్రీనివాసరెడ్డి, కె. బాలవెంకటేశ్వర్లు, పి. రాజారత్నం, కేవీ రమణ, పీపీ గురుమూర్తి, గాండ్ల లక్ష్మన్న, రమేష్ పాల్గొన్నారు.











**WANTED**

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం 10,000-00 నుండి 15,000-00, నో టార్గెట్. 25,000 ఇన్సెంటివ్స్ కలదు. కండిషన్ అప్లై. సంప్ర : 99850 07058.

AJL-247959

**బంగారం కొనబడును**

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్ట్ మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.

AJA- 246951

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/ క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి


## 31 నుంచి విశ్వశాంతి మహాయాగం

**ఎమ్మిగనూరు టౌన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి):** పట్టణంలోని వీవర్స్ కాలనీ మైదానంలో 87వ విశ్వశాంతి మహాయాగం ఈనెల 31 నుంచి వచ్చేనెల 14 వరకు నిర్వహిస్తున్నట్లు కృష్ణా పీఠాధిపతి కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ తెలిపారు. విపత్తుల నుంచి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఈ యాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామీజీ మాట్లాడుతూ లోకకల్యాణం కోసం విష్ణుపంచాతనం, అయుత చండీ, అతిరుద్రం, సరస్వతి, మహాగణపతి మహాయాగాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అందరూ ఆహ్వానితులే ఈ పూజా కార్యక్రమానికి రుసుము లేకుండా ఉచితంగా పాల్గొనవచ్చని, యజ్ఞం, హోమానికి కావాల్సిన పూజా సామగ్రిని వేద పండితులు తెలిపిన విధంగా తెచ్చుకోవాలని తెలిపారు. విశ్వశాంతి మహా యాగంలో పాల్గొన్న భక్తులకు అల్పాహారం, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కూడా యాగ కమిటీ వారు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ యాగంలో 20 లక్షల దీపోత్సం నిర్వహించబోతున్నట్లు, లక్ష శివలింగాలకు వెయ్యి లీటర్ల పాలతో రుద్రాభిషేకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఎస్పీకి బెయిలబుల్ వారెంట్లు

**కర్నూలు లీగల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి):** ఒక సివిల్ కేసులో కోర్టు ఆదేశాలను పాటించనందుకు జిల్లా ఎస్పీకి బెయిలబుల్ వారెంట్లు జారీ చేస్తూ కర్నూలు ప్రిన్సిపల్ సివిల్ కోర్టు ఆదేశాలు జారీచేసింది. ఓకేసులో అర్షియా ఫర్వీన్ ఫిర్యాది తన తండ్రి అయిన పి.రహీంఖాన్ పోలీసు శాఖలో పనిచేస్తూ మృతిచెందాడు. ఆకేసులో డెత్ బెని ఫిట్లకు సంబంధించిన వివరాలను తెలపాల్సిందిగా కోర్టు ద్వారా ఎస్పీని కోరారు. ఈ మేరకు కోర్టు పలుమార్లు సంబంధిత రికార్డులను పంపాలని సంబంధిత సెక్షన్ అధికా రులను కోర్టు కోరింది. స్పందించకపోవడంతో చివరకు కోర్టు జిల్లా ఎస్పీకి సమన్లను జారీ చేసింది. అయినా కూడా జిల్లా ఎస్పీ స్పందించకపోవడంతో కోర్టుల్లో ప్రత్యక్షంగా హాజరై సమాధానం ఇవ్వాలని ఆదేశిస్తూ ఎస్పీకి కోర్టు బెయిలబుల్ వారెంట్లను జారీ చేసినట్లు న్యాయవాది ఎస్.షాషావలి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో అనంతవాసి మృతి

**ఆస్పరి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి):** మండలంలోని నగరూరు బస్‌స్టాప్ సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అనంతపురం పట్టణానికి చెందిన షేక్ దాదుబాషా(36) అక్కడికక్కడే మృతిచెందారు. సీఐ గంగాధర్ తెలిపిన వివరాలివీ.. షేక్ దాదుబాషా ఫోటోగ్రాఫర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అనంతపురం నుంచి ఆదోనికి స్కూటర్‌పై వస్తుండగా నగరూరు బస్టాప్ సమీపంలో గుంతను తప్పించబోయి ప్రమాదం చోటు చేసుకుంది. తలకు దెబ్బ తగలడంతో అక్కడిక్కడే మృతిచెందాడు. దాదుబాషా భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# మోదీ సభకు వస్తూ అనంత లోకాలకు..

- విద్యుదాఘాతంతో యువకుడి మృతి
- మరో ఇద్దరికి గాయాలు
- బాధిత కుటుంబానికి విష్ణు రూ.5లక్షల ఆర్థికసాయం
- నేడు మునగాలపాడుకి మంత్రి రవికుమార్



ఆర్థికసాయం అందజేస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

**కర్నూలు రూరల్/ హాస్పిటల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి):** కర్నూలు నగర శివారులో గురువారం నిర్వహించిన ప్రధాని మోదీ సభకు వస్తూ ఓ యువకుడు మృతి చెందాడు. మరో ఇద్దరు గాయాల పాలయ్యారు. వివరాలు.. కర్నూలు అర్బన్ మండలంలోని మునగాలపాడుకు చెందిన మాస్టిక్ మద్దిలేటి, రాణెమ్మ కుమారుడు అర్జున్(16) మోదీ సభకు బస్సులో బయలుదేరాడు. సభకు కొద్దిదూరంలో పార్కింగ్ లో బస్సు వెళ్లి ఆగింది. అర్జున్‌తో పాటు మాస్టిక్ రాఘవ, కృపాఅమృత్ ముగ్గురు కాలినడకన సభ వద్దకు వెళ్తున్నారు. దారి పక్కనే ఇనుప పైపుతో పాతిపెట్టిన టీడీపీ, జనసేన జెండాను పీకారు. ముగ్గురు కలిసి రెండు జెండాలను పైకి ఊపుతూ కేరింతలు కొడుతున్న సమయంలో పైన ఉన్న విద్యుత్ తీగలకు జెండాలు తగిలాయి. దీంతో విద్యుదాఘాతానికి గురయ్యారు. ఈఘటనలో రాఘవ, కృపాఅమృత్ గాయాలతో బయటపడ్డారు. అర్జున్ మాత్రం పైపునకు అతుకుపోయి పక్కకు రాలేకపోయాడు. శరీర భాగాలు నల్లగా మారాయి. గ్రామస్థులు వెంటనే అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కేడీసీసీబీ ఛైర్మెన్ విష్ణువర్ధన్‌రెడ్డి సభప్రాంగణం నుంచే నేరుగా ఆస్పత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చి అర్జున్ మృతదేహానికి నివాళులర్పించారు. ప్రస్తుతానికి తనవంతుగా రూ.5లక్షల చెక్కును మృతుడి తల్లి రాణెమ్మకు అందించారు. అర్జున్ అంత్యక్రియలకు అదనంగా మరో రూ.20వేలు నగదు ఇచ్చారు. ఘటన వివరాలను విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. నేడు (శుక్రవారం) మంత్రి గొట్టిపాటి మునగాలపాడుకి వచ్చి అర్జున్ కుటుంబ సభ్యులను పరామర్శించి విద్యుత్‌శాఖ నుంచి మరో రూ.5లక్షలను అందజేయనున్నట్లు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. మృతిని కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని మునగాలపాడు గ్రామస్థులు కోరుతున్నారు.



మృతిచెందిన అర్జున్

## విద్యుత్ ప్రమాదం దురదృష్టకరం

- ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్



**కల్లూరు:** ప్రధానమంత్రి బహిరంగసభకు వెళ్లివస్తూ యువకుడు మృతిచెందడం దురదృష్టకరమని కర్నూలు ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్ అన్నారు. ప్రధాని సభకు విద్యుత్‌శాఖ తరపున భద్రతా చర్యలు తీసుకున్నామని, 300 మంది విద్యుత్ అధికారులు, సిబ్బంది పనిచేశారన్నారు. అయితే మునగాలపాడు గ్రామానికి చెందిన ఎం.మద్దిలేటి కుమారుడు ఎం.అర్జున్(15) అవగాహన లేమితో ఫోటోషూట్‌లో ఇనుపరాడ్డు 11 కె.వి లెన్‌కు తగలడంతోనే మృతిచెందారన్నారు. మృతుడి కుటుంబానికి విద్యుత్ శాఖ తరపున పరిహారం అందేలా చూస్తామన్నారు.

# ప్రధానికి జిల్లా నేతల స్వాగతం



మోదీకి స్వాగతం పలుకుతున్న మంత్రులు ఫరూక్, బీసీ





ప్రధాని మోదీకి నమస్కరిస్తున్న మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, ఎంపీ శబరి, కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్‌తో కలెక్టర్ సిరి, ఆర్జేడీ శామ్యూల్, డీఈఓ శామ్యూల్‌పాల్, విద్యాశాఖ అధికారులు



ఎస్పీ విక్రాంత్ పాటిల్...



జిల్లా నాయకులతో యువనేత నారా లోకేశ్ సెల్ఫీ

- సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ సభకు భారీగా తరలి వచ్చిన పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు
- ప్రణాళిక, సమన్వయంతో వ్యవహరించిన అధికారులు
- ప్రజలకు విస్తారంగా ఆహారం, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ
- ప్రశాంతంగా ముగియడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు


మోదీజీని సెల్‌లో బంధిస్తూ.. ఫొటో తీస్తున్న మహిళ


కర్నూలు సభలో.. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు తదితరులు


గుర్తుగా.. సభలో ముస్లిం మహిళలు..

# మోదీ.. జన సునామీ

**కర్నూలు క్రైం/కర్నూలు న్యూసిటీ/కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్/కర్నూలు అర్బన్/ కర్నూలు కలెక్టరేట్/ కల్లూరు/గూడూరు/కోడుమూరు రూరల్/ ఓర్వకల్లు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి):** ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన జీఎస్టీ సభకు జనం సునామీలా తరలి వచ్చారు. నన్నూరు రాగమయూరి గ్రీన్‌హిల్స్‌లో గురువారం నిర్వహించిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ సభకు కోడుమూరు, కర్నూలు నియోజవకవర్గాల నుంచి టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నంద్యాల టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ భోజన ప్యాకెట్లను అందజేశారు. టీడీపీ కన్వీనర్ గోవిందరెడ్డి, రాంభూపాల్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, కన్నమడకల సుధాకర్‌రావు ఉన్నారు.

### ప్రధానికి ఘన స్వాగతం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఓర్వకల్లు విమానాశ్రయంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్‌తో పాటు కలెక్టర్ డా.ఏ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో ఉదయం 9.45 గంటలకు ఓర్వకల్లు విమానా శ్రయానికి చేరుకున్నారు. 10.19 గంటలకు శ్రీశైలానికి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్లారు. ఓర్వకల్లు సభ 4.33 గంటలకు నిమిషాలకు ముగించుకుని 4.52 గంటలకు ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

● సభా ప్రాంగణంలో చిరు వ్యాపారుల సందడి కన్పించింది. లక్షల్లో జనం హాజరు కావటంతో తినుబండారాలు విక్రయించే వేరుశనగ, ఐస్‌క్రీం, పుచ్చకాయ, చిరుతిళ్లతో పాటు చలువ కళ్లద్దాలను సైతం అమ్ముతూ కన్పించారు.

### పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు

ఉమ్మడి జిల్లాల్లోని నియోజకవర్గాల నుంచి వచ్చిన వాహనాలకు పార్కింగ్ సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టారు. నంద్యాల నుంచి వచ్చే వాహనాలు టోల్ గేటు దాటి రానీయకుండా అక్కడికక్కడే పార్కింగ్, కర్నూలు, కోడుమూరు, ఆదోని నుంచి వచ్చే ప్రజలకు ఇటువైపే పార్కింగ్ ఏర్పాటు చేసి సభలోకి వెళ్లేలా మార్గాలు ఏర్పాటు చేయడం, డోన్ వైపు నుంచి వచ్చే వారికి సభ వెనుక వైపు దారి ఏర్పాటు చేయడం, వీఐపీలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయడం విశేషం.

### ఊపిరి పీల్చుకున్న అధికార యంత్రాంగం..

ప్రధానమంత్రి పర్యటన, బహిరంగ సభ సూపర్ సక్సెస్ కావడం, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకపోవడంతో జిల్లా అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. కలెక్టర్ సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో సహా అధికారులంతా పదిహేను రోజులుగా ప్రణాళికతో వ్యవహరించడంతో సభ ప్రశాంతంగా ముగిసింది.

### అధికారుల చక్కని సమన్వయం

సభకు ఏర్పాట్లు చేయడంలో అధికారులు చక్కని సమన్వయంతో వ్యవహరించారు. దాదాపు 3వేల బస్సులు, వందలాది కార్లు, ద్విచక్ర వాహనాలకు వచ్చినా ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా వ్యవహరించారు.

ఉన్నతాదికారుల ఆదేశాలతో 15 పార్కింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎంఎస్‌ఎంఈ, వీఐపీ, వీవీఐపీల గ్యాలరీల్లోకి పంపే విషయంలో జాగ్రత్త వహించారు.

### అందుబాటులో ఆహారం..

సభ కోసం వచ్చే ప్రజల కోసం పార్కింగ్ ప్రదేశాల వద్ద, ప్రధాన మార్గాల వద్ద ఆహారం, మజ్జిగ, తాగునీరు అందించారు. మరో వైపు ప్రజలు బస్సు దిగిన వెంటనే అక్కడే ఆహార పొట్లాలు అందించారు.

● మోదీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేష్‌లతో పాటు కేంద్ర మంత్రులు, కూటమి పార్టీల అధ్యక్షులతో ర్యాలీగా సభ వరకు చేరుకున్నారు. ర్యాలీ జగుతున్నంత సేపు.. జయహో అంటూ పాటకు సభలో ఉన్న ప్రజలు జెండాలు ఊపుతూ ప్రధానీ మోదీ స్వాగతం పలికారు.

● మోదీ పర్యటన, బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించడంలో సహకరిచిన కార్పొరేషన్ అధికారులు, సిబ్బందికి కమిషనర్ విశ్వనాథ్ అభినందనలు తెలిపారు. సమష్టి కృషితోనే ఇబ్బందులు తలెత్తలేదని తెపాఅరు.

● సభ ప్రాంతానికి జనాన్ని సమీకరించడంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు విజయవంతం అయ్యారని కూటమి పార్టీ అధినాయకులతో పాటు సీఎం చంద్రబాబు కూడా ఎన్నడూ చూడని తీరులో జనం తరలి వచ్చారంటూ సభకు వచ్చిన ప్రజలను పొగడ్తలతో ముంచెత్తారు.

● సాయంత్రం 4.10 గంటలకు సభ ముగుస్తున్నా బస్సులు సభాస్థలికి వస్తూ కలిపించాయి. ఆలూరు, ఆదోని, పత్తికొండ, మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు ప్రాంతాల నుండి 4 గంటల తర్వాత కూడా బస్సులు రావడం గమనార్హం.

### భారీ పోలీసు బందోబస్తు

పోలీసు శాఖ సుమారు 8వేల మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఎక్కడా అత్యుత్సాహం ప్రదర్శించకుండా ప్రజలతో సమన్వయంతో మెలగడం విశేషం. అడుగుకో పోలీసు చొప్పున ఉంటూ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ముగ్గురు ఐపీఎస్ అధికారులు పర్యవేక్షించారు. వాహనాలకు వచ్చినట్లుగా పార్కింగ్‌కు దారి చూపిస్తూ పోరాటం చేశారు.

### మోదీకి స్వాగతం పలికిన మంత్రి టీజీ భరత్

ప్రధాన మంత్రి మోదీకి రాష్ట్ర మంత్రి టీజీ భరత్ పలికారు. ఓర్వకల్లు ఎయిర్ పోర్టులో ఘనస్వాగతం పలికారు. కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు నారాలోకేష్‌తో కలిసి పర్యవేక్షించారు. మధ్యాహ్నం ఓర్వకల్లుకు తిరిగి చేరుకున్న మోదీకి మంత్రి సత్యకుమార్ యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌లతో కలిసి మరో సారి స్వాగతం పలికారు.

● కోడుమూరు మండలం లద్దగిరి, గోరంట్ల, వెంకటగిరి, చిల్లబండ, ఎర్రదొడ్డి, అమడగుంట్ల, అనుగొండ, ప్యాలకుర్తి, కొత్తూరు, వర్కూరు, ముడుమలగుర్తి, క్రిష్ణాపురం, కల్లపరి, పులకుర్తి గ్రామాల ప్రజలు పోటెత్తారు.

● గూడూరు నుంచి టీడీపీ నాయకులు జెసురేష్, కె.రామాంజనేయులు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు తరలివచ్చారు. సృజన్, రేమట వెంకటేష్, కోడుమూరు షాషావలి, పెద్ద చాంద్‌బాషా, వీర కుమార్ పాల్గొన్నారు. బీజేపీ నాయకుడు మల్లేష్ నాయుడు, గజేంద్ర గోపాల్ నాయుడు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు


పుష్కలంగా తాగునీరు.. ప్రాంగణం వద్ద వాటర్ బాటిళ్లు


భోజనం ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి


జన సునామీ.. సభా ప్రాంగణం వద్ద కిక్కిరిసిన జనం


భోజనం భలే బాగుంది.. భోజనం చేస్తున్న మహిళలు


అందుబాటులో వైద్యసేవలు.. సిద్ధంగా ఉన్న వైద్య సిబ్బంది


గూడూరు నుంచి తరలివెళుతున్న టీడీపీ నాయకులు


కోడుమూరు రూరల్: మహిళలు..


వీరి సేవలకు హ్యాట్సాఫ్.. శుభ్రం చేస్తున్న కార్మికులు

## అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా నిరసన


నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

**కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి):** సీపీఎం, ఐద్వా, డీవైఎఫ్ఐ, ప్రజా సంఘాల నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తూ గురువారం సుందరయ్య సర్కిల్‌లో నాయకులు నిరసన తెలిపారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పీఎస్.రాధాక్రిష్ణ, రామక్రిష్ణ మాట్లా డుతూ నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వారిని తక్షణమే విడుదల చేయాలన్నారు. నగేష్, గురుశేఖర్, నరసింహులు, రాఘవేంద్ర, ఉసేన్‌బాషా పాల్గొన్నారు.

● జిల్లా వ్యాప్తంగా అర్ధరాత్రి, తెలులవారుజామున నుంచి వామపక్ష పార్టీ నాయకులను అక్రమ అరెస్టు గృనిర్బంధాలను సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, సహా య కార్యదర్శులు ఎస్.మునెప్ప, లెనిన్‌బాబులు ఖండించారు. ఈ మేరకు ప్రకటన విడుదలచేస్తూ జీఎస్టీ వల్ల రాష్ట్రానికి నష్టం కలిగిందని మాట్లాడిన సీఎం చంద్రబాబు అదే జీఎస్టీ సభను కర్నూలులో ఏర్పాటు చేయడం ద్వంద్వ వైఖరి స్పష్టంగా కనిపిస్తుందన్నారు.

## అంతర్జాతీయ చదరంగం పోటీలు

- ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి


పోటీలను ప్రారంభిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి, గఫూర్

**కర్నూలు స్పోర్ట్స్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి):** నగర శివార్లలోని కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో రాజావర్ధన్ రెడ్డి మెమోరియల్ చదరంగం పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిలు ఆర్గనైజింగ్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గఫూర్ పోటీలను ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే గఫూర్ మాట్లాడుతూ రాజావర్ధన్ రెడ్డి జ్ఞాపకార్థంగా పోటీలు నిర్వహించడంతో సంతోషంగా ఉందన్నారు. టోర్నమెంటులో గ్రాండ్ మాస్టర్స్, ఇంటర్నేషనల్ మాస్టర్స్, ఫిడే మాస్టర్స్, కాండిడేట్ మాస్టర్స్ పాల్గొనడం సంతోషకరమన్నారు. గురువారం పోటీల్లో మొదటి స్థానంలో కుశల్, రెండో స్థానంలో శ్రీసాయి జశ్వంత్, మూడో స్థానంలో స్వర్ణ నిహాల్ నిలిచారు. ఈ కార్యక్రమంలో వహీద్, కేవీ సుబ్బారెడ్డి, నర్నూరు రాంభూపాల్ రెడ్డి, చంద్రన్న, వెంకటరెడ్డి, బి.కార్తిక్ పాల్గొన్నారు.

## వయో వృద్ధులను సంరక్షించాలి

**కర్నూలు కల్చరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి):** వయో వృద్ధులను సంరక్షించుకోవాలని కళాకారుల సేవా కేంద్రం అధ్యక్షుడు బైలుప్పల షఫీయుల్లా అన్నారు. గురువారం నగరంలోని 48వ వార్డు రోజావీధిలో మహిళా సంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత ఆధ్వర్యంలో వయోవృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఖమ్మం ఐజోన్ నేత్ర వైద్యుడు డాక్టర్ మహమ్మద్ యూనస్, బాలశివ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అల్తాఫ్ అహమ్మద్, జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మురారి శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.


దుప్పట్లు పంపిణీ చేస్తున్న కళాకారులు

## ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

**కర్నూలు ఎడ్యుకేషన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి):** బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్‌రావు, జిల్లా అధ్యక్షుడు ఎం.మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సేవాలాల్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం కార్యాలయంలో మాట్లాడుతూ 2025 జూన్‌లో జరిగిన ఉపాధ్యాయుల సాదారణ బదిలీలలో చాలా మంది రిలీవర్లు లేని కారణంగా రిలీవ్ కాకుండా కొత్త పాఠశాలలో చేరి జీతం తీసుకుంటూ తిరిగి పాత పాఠశాలల్లోనే పని చేస్తున్నా రన్నారు. డీఎస్సీ 2025 నియామకాలు పూర్తయ్యాక కొత్త పాఠశాలకు వెళ్దామనే ఆశతో ఉండగా.. చివరకు అదే పాఠశాలలో ఉండిపోవాల్సి వచ్చిందన్నారు. మునగాల మధుసూదన్ రెడ్డి, రాజసాగర్, మహేష్, గోపాల్, రాజేష్ లక్ష్మన్న, రఫీ, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుల నిరసన



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైసీపీ నాయకులు

**కల్లూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి):** రాష్ట్రంలో వైద్యకళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ప్రధానమంత్రి మోదీ బహిరంగసభలో వైసీపీ కార్యకర్తలు ప్లకార్డులతో నినాదాలు చేశారు. రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టును రక్షించాలని, కల్తీమద్యాన్ని నివారించి ప్రజలను కాపాడాలని సీబీఐచే విచారణ చేయించాలని కోరారు.

## ప్రధాని సభ వద్ద ఉద్రిక్తత

- కాంగ్రెస్, బీజేపీ నాయకుల నినాదాలు.. కాంగ్రెస్ నాయకుల అరెస్టు


నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


పోటీగా బీజేపీ నాయకుల నినాదాలు

**కర్నూలు హస్పిటల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి):** నన్నూరు టోల్‌గేటు సమీపంలో గురువారం నిర్వహించిన సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ మహాసభ ప్రధాన ద్వారం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. యూత్ కాంగ్రెస్, బీజేపీ నాయకులు పోటాపోటీగా నినాదాలు చేశారు. మొదట యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రధాన ద్వారం వద్ద విభజన చట్టం అమలు చేయాలని ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వని మోదీ గోబ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ బైఠాయించారు. దీనికి పోటీగా బీజేపీ నాయకులు కూడా నినాదాలు చేశారు. దేశాన్ని నాశనం చేసింది కాంగ్రెస్ అని దేశ ప్రతిష్ఠను ప్రధాని మోదీ ప్రపంచానికి చాటి చెప్పారని బీజేపీ నాయకులు తెలిపారు. పోలీసులు యూత్ కాంగ్రెస్ నాయకులను బలవంతంగా అరెస్టు చేసి వాహనంలో ఎక్కించి అక్కడి నుంచి తరలించడంతో వివాదం సద్దుమణిగింది.

## మలుపు వద్ద ముప్పు


మండల కేంద్రంలోని ఎమ్మిగనూరుకు వెళ్లే రహదారిలో సవారమ్మ గుడి వద్ద మలుపు ప్రమాదకరంగా ఉంది. నిత్యం భారీ వాహనాలు వెళుతుంటాయి. మలుపును సూచించే బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికే కొందరు మృతి చెందారని ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి, హెచ్చరికబోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. - **సి. బెళగల్**


పెద్దపాడు సచివాలయ పరిధిలోని అయ్యవారి నాగలాపురం రహదారి సరిగా లేక వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. పెద్దపాడు నుంచి 1.5 కి.మీ. రహదారిలో మలుపు ప్రమాదకరంగా ఉంది. ప్రభుత్వ బాలుర పాఠశాల, హాస్టల్ విద్యార్థులు, గోడౌన్లు ఉండటంతో బారీ వాహనాలు వెళుతుంటాయి. అధికారులు స్పందించి రహదారిని బాగుచేయాలని వాహనదారులు, స్థానికులు కోరతున్నారు. - **కల్లూరు**

# ప్రధాని సభకు తరలిన నాయకులు

## పౌష్టికాహార కిట్ల పంపిణీ

ఆదోని టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : క్షయ వ్యాధి గ్రస్తులను ఆరు నెలల పాటు దత్తతకు తీసుకొని వారికి ప్రతి నెలా పౌష్టికాహార కిట్లను పంపిణీ చేసిన దాతలను డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. సత్యవతి అభినందించారు. గురువారం ఆమె కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దాతలు ఆరు నెలల పాటు వ్యాధిగ్రస్థులకు పౌష్టిక ఆహార కిట్లను అందజేస్తారని అన్నారు. దేశంలో క్షయ వ్యాధి పూర్తిగా తుడిచివేయాలని కేంద్ర ప్రభుత్వం ఉచితంగా మందులను అందజేస్తోందన్నారు. వ్యాధి నిర్మూలన కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మెడికల్ ఆఫీసర్ డా.శేఖన్‌భాను అన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులు నిరంజన్ కుమార్, మీనాక్షి, ఫయాజ్, వైద్య సిబ్బంది బాబురాజు, దోరతి, మేరీ అరుణ, భాస్కర్, సుబ్బమ్మ బాయి, పద్మావతి, రవికుమార్ పాల్గొన్నారు.

## ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి: ఏపీటీఎఫ్



మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి భీమారెడ్డి

ఆదోని అగ్రికల్చర్ , అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : డీఎస్సీ నియామకాలు తర్వాత కూడా కేటగిరి 1,2 పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వర్క్ అడ్జస్మెంట్ ద్వారా భర్తీ చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి భీమారెడ్డి అన్నారు. గురువారం ఏపీటీఎఫ్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ముత్తన్న అధ్యక్షతన ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కొన్ని పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత వేధిస్తుందన్నారు. మెగా డీఎస్సీలో పోస్టు భర్తీ చేసిన కేటగిరి 1,2 పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లు భర్తీ కాలేదని అన్నారు. వర్క్ అడ్జస్మెంట్ ద్వారా లేదా అకాడమిక్ ఇన్స్టక్టర్ ద్వారా భర్తీ చేసి పదో తరగతి విద్యార్థులకు మేలు చేకూర్చాలని కోరారు. కొత్త ఉపాధ్యాయులకు అక్టోబర్ 3 నుంచి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ట్రెజరీ ఐడీ నెంబర్లు, ఏపీ జీఎల్ఐ నెంబర్ కేటాయించి జీతాలు ఆలస్యం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షుడు రఘురామయ్య, నాయకులు మరి సిద్దయ్య, మల్లికార్జున, రామసుబ్బారెడ్డి, శ్రీనివాసులు, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, తిక్కస్వామి, భాస్కర్, రాఘవేంద్ర, అంజిరెడ్డి పాల్గొన్నారు.

## 'తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం'

ఆదోని టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ అధికారులు ప్రజలకు తాగునీటిని అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడుతూ తాగునీరు సరఫరా చేసే ప్రధాన పైపులు తరుచుగా లీకేజీలకు గురికావడం, మోటార్లు పనిచేయక పోవడం జరుగుతున్న కారణంగా తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందన్నారు. వెయ్యి ఖర్చు పెట్టి నీటి ట్యాంకర్లను తెప్పించుకొనే పరిస్థితి ఉందన్నారు. తాగునీటి సరఫరాలో కలుగుతున్న అవాంతరాల గురించి మునిసిపల్ కమిషనర్ ను అడిగితే నిర్లక్ష్యంగా సమాధానాలు చెప్పడం చూస్తుంటే అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతోందని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## డ్రైనేజీలో తాగునీటి పైపులైన్

మద్దికెర, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పందుల కుంట సమీపాన ప్రజలకు తాగునీరు అందించే పైపులైన్ మురుగు కాలువలో ఉంటే తాగునీరు కలుషితం కాదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానిక పందులకుంట, శ్మశానం వైపు ప్రాంతాల ప్రజలకు నీరందించేందుకు పంచాయతీ వారు పైపులైన్లు వేశారు. అయితే.. ఆ పైపులైన్లు మురుగు కాలువలో వేయడంతో నీరు అందులో కలుషితం అవుతుందని, దీంతో రోగాల బారీన పడే ప్రమాదం ఉందన్నారు. వర్షాకాలంలో ఆ మురుగు కాలువలోనే పైపు ఉండటంతో ఆ పైపులో నీరు చేరి మాకు కలుషిత నీరు వస్తుందని ఆ ప్రాంత వాసులు ఆరోపించారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి పైపులైన్ పక్కన వేయాలని కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ పరిశీలించి పైపులైన్ మార్చేందుకు కృషి చేస్తామన్నారు.



మురుగు కాలువలో తాగునీటి పైపులైన్

## రుణాలు సకాలంలో చెల్లించాలి

మద్దికెర, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మద్దికెర సహకార సంఘంలో రుణాలు ఇప్పించుకున్న రైతులు సకాలంలో చెల్లించి మండల అభివృద్ధికి కృషి చేయాలని సొసైటీ చైర్మన్ ఎడవలి ఆనంద్, సీఈవో నాగరాజు కోరారు. గురువారం స్థానిక సహకార సంఘంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు నేతృత్వంలో సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సొసైటీలో రైతులతో పాటు వ్యాపార రంగాల వారికి కూడా రుణాలు ఇస్తున్నామన్నారు. సహకార సంఘంలో మీ డబ్బులను డిపాజిట్ చేసుకోవాలని, వడ్డీ శాతాన్ని కూడా పెంచడం జరిగిందన్నారు. బంగారు రుణాలపై 8.5 శాతం రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక గ్రాము బంగారుకు రూ.7,500ల వరకు అప్పు ఇస్తామన్నారు. సహకార సంఘాన్ని బలోపేతం చేసేవిదంగా ముందుకు తీసుకెళ్తామన్నారు.డైరెక్టర్లు చిన్న పెద్దయ్య, నుగ్గలప్ప పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

UNDER the instructions of my Client M/s. Shriram Finance Limited, Chennai, Branch at Adoni, I issue the following notice to general public. My Clients intends to grant loan to **Sri Thikka Kuruva Anitha, W/o. Thikka Subash Chandra, R/o. H.No: 11/2, Kondageri, Pattikonda (V & P), Pattikonda (M), Kurnool District,** by keeping the below mentioned property of him, as security by way of Registered Mortgage. As such if any-one have any claims, charges, Mortgages, Sale agreements, Court attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

Open site situated in Sy. No: 596/1, Block No: 11, in the extent of Ac. 9.70 Cents Pyki in Pattikonda Village, Pattikonda Village Panchayath, Pattikonda Mandalam within the limits of Sub registration district of Pattikonda and district registration of Kurnool and bounded as follows: **East:** Site of Tikka Suresh, **West** : Rastha, **North:** Site of Lakshminarayana, **South:** Site of Devendraiah.

**Measurements:** East to West 31.5 feet or 9.55 meters, North to South 15 feet or 4.56 meters.

**Total Extent :52.5 Sq. Yards.**

**C.SOMA SEKHAR**

Advocate, Adoni. Cell: 94900 00338.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

మద్దికెర, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచ్ బురుజుల విజయుడు అన్నారు. గురువారం మండల పరిధి లోని ఎం.అగ్రహారం గ్రామంలో ప్రత్యేక డ్రైవ్‌లో పారిశుధ్య పనులు చేపట్టారు.ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు. రోడ్లపైన చెత్త వేయరాదన్నారు. పంచాయతీ కార్మికులు వచ్చినప్పుడే చెత్తను వేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు,



ఆదోని: కార్యకర్తలను బస్సుల ద్వారా కర్నూలుకు పంపే ముందు మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు



మద్దికెర నుంచి సభకు తరలివెళ్తున్న టీడీపీ నాయకులు

ఆదోని, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కర్నూలులో జరిగే ప్రధానమంత్రి నరేంద్రమోడీ బహిరంగ సభకు టీడీపీ తరఫున ఆదోని నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో కార్యకర్తలు తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో సుమారు 10 వేల మంది టీడీపీ శ్రేణులు, అభిమానులు సభకు బయలుదేరారు. కర్నూలుకు బయలుదేరిన కార్యకర్తలందరికీ మార్గమధ్యలో ఆరేకల్ గ్రామం వద్ద మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ప్రత్యేకంగా అల్పాహార విందును ఏర్పాటు చేశారు. వేలాది మంది కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయన తమ్ముడు ఉమాపతినాయుడు, ఇతర ముఖ్య నాయకులు మారుతినాయుడు, రంగస్వామినాయుడు, వెంకటేష్‌చౌదరిలు దగ్గరుండి వారికి టిఫిన్‌ను వడ్డించి మర్యాద చేశారు.

నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను సమీకరించి వారికి అన్ని వసతులు కల్పించి సభకు తరలించడంలో మాజీ మ్మెల్యే మీనాక్షినాయుడు చేసిన కృషిని టీడీపీ శ్రేణులు కొనియాడారు.

**దేవనకొండ, :** కర్నూలులో జరిగిన సూపర్ జీఎస్టీ సూపర్ సెవింగ్స్ ప్రధాని నరేంద్రమోడీ సభకు మండలం నుండి అధిక సంఖ్యలో ప్రజలు తరలివెళ్లారు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జీ వైకుంఠం జ్యోతి దేవనకొండ బస్టాండ్‌కు వచ్చి బస్సులలో వెళ్లే వారిని జాగ్రత్తలు పాటిస్తూ వెళ్లాలని సుచించారు. మండలానికి కేటాయించిన 90 బస్సులలో పొదుపు మహిళలు, ఉపాధి సిబ్బంది, మరో వంద వాహనాలలో కూటమీ నేతలు సభకు భారీగా తరలి వెళ్లారు.

**ఆలూరు:** దేశ ప్రధాని నరేంద్రమోడీ రాకతో కర్నూలు జిల్లా అభివృద్ధి చెంతుందని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ అన్నారు. గురువారం టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో కర్నూలులో ప్రధాని నరేంద్రమోడీ సభకు 250 బస్సులు, 100 వాహనాల్లో పెద్ద ఎత్తున మహిళలు, కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు. ఎంపీడీఓ మద్దిలేటిస్వామి, ఏపీఓ శ్రీనివాసులు, ఏపీఎం అంజనేయులు, సీసీ నాగమణి, ఉమాపతి, లకీ& మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి జిలానీ, టీడీపీ నాయకులు నరసప్ప, ముద్దురంగ, కొమ్ము రామాంజినయులు, గూళ్యం రామాంజినేయులు, దేవేంద్ర, గుండన్న, విశ్వనాథ్, మసాల జగన్, కిషోర్, రాముయాదవ్,డా, వెంకన్న, మల్లిగౌడ్,జనసేన నాయకులు రంజిత్ పాల్గొన్నారు.

● దేశ ప్రధాని నరేంద్రమోడీ కర్నూలు సభకు గురువారం ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ జాతీయ జెండాలతలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ సభ విజయవంతం కావడంతో కూటమి నాయకుల్లో ఉత్సాహం నెలకొందన్నారు. జీఎస్టీ తగ్గింపుతో అన్నివర్గాలకు నిత్యావసర ధరల తగ్గింపుతో పాటు ఎలక్ట్రికల్ వస్తువులపై కూడా తగ్గడం వల్ల ఆర్థిక లబ్ధి కలుగుతుందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ప్రధాని జిల్లాకు రావడం వల్ల మరిన్ని పరిశ్రమలు ఏర్పాటవుతాయన్నారు.

**మద్దికెర:** మండలంలోని మద్దికెర, పెరవలి, ఎం.అగ్రహారం తదితర గ్రామాల నుంచి గురువారం జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు 26 బస్సుల్లో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ బస్సుల్లో మాజీ జడ్పీటీసీ సభ్యులు పురుషోత్తం చౌదరి, జమేదార్ రాజన్న యాదవ్, తాలుకా తెలుగు యువత అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడు, మండల అధ్యక్షులు ఎస్.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ప్రజలు తరిలవెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖ అధికారులు, టీడీపీ నాయకులు కిష్టన్న, గడ్డం రామాంజులు, ఉదయ్, సతీష్, ఎల్లప్ప, గడ్డం మల్లికార్జున తదితరులు ఉన్నారు.

**తుగ్గలి:** దేశ ప్రధాని నరేంద్ర మోదీ సభకు టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో పాటు మహిళలు భారీగా తరలివెళ్లారు. గురువారం మండలంలోని తుగ్గలి, జొన్నగిరి, గిరిగిట్ల, చెన్నంపల్లి తదితర గ్రామాల నుంచి బస్సులు, వాహనాల్లో దేశ ప్రధాని నరేంద్ర మోదీ సభకు తరలివెళ్లారు. బాలన్న, మిద్దె వెంకటేశ్ యాదవ్, రవి యాదవ్, సర్పంచ్ ఓబులేసు, గిరిగిట్ల మల్లి, బలరాముడు, అక్బర్, బోలే రంగస్వామి, అంజి, తదితరులు ఉన్నారు.

**ఆస్పరి:** ఉమ్మడి కర్నూలు జిల్లాలో దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ బహిరంగ సభకు మండలం నుంచి కూటమి నాయకులు గురువారం కర్నూలుకు తరలివెళ్లారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రధాని, ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం పాల్గొంటుండడంతో బస్సులు, వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. ఆలూరు ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, ఆలూరు అబ్జర్వర్ గంజి నాగరాజు, మాజీ ఎంపీపీ కృష్ణయాదవ్, ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామ, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వెళ్లారు.

**పత్తికొండ:** కర్నూలులో గురువారం జరిగిన ప్రదాని నరేంద్రమోది సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ బహిరంగసభకు పత్తికొండ నియోజకవర్గంనుండి కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బారీగా తరలివెళ్లారు. నియోజకవర్గం పరిదిలోని పత్తికొండ, మద్దికెర, తుగ్గలి, క్రిష్ణగిరి, వెల్దుర్థి మండలాలపరిదినుండి 300 ఆర్టీసి బస్సులను అధికారులు ఏర్పాటుచేశారు. ఆర్టీసి బస్సులతోపాటు ప్రయివేటు వాహనాలు, ద్విచక్రవాహనాలలో సుమారు 20వేలమంది ప్రదాని సభకు నియోజకవర్గంనుండి కర్నూలుకు తరలివెల్లినట్లు పత్తికొండ టిడిపి కార్యాలయం తెలిపింది.



జొన్నగిరి నుంచి ప్రధాని సభకు తరలివెళ్తున్న టీడీపీ నాయకులు, మహిళలు



పత్తికొండ నుంచి వెళ్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు



ఆలూరు నుంచి బస్సులను తరలిస్తున్న టీడీపీ నాయకుడు వైకుంఠం శివప్రసాద్

## మోదీకి ఎమ్మెల్యే కేఈ స్వాగతం



పత్తికొండ, : సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగసభలో పాల్గొనేందుకు గురువారం కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రదాని నరేంద్రమోదికి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జిల్లా ఎమ్మెల్యేలను పరిచయం చేశారు. డిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో ఓర్వకల్లు విమానాశ్రమం చేరుకున్న ప్రదానికి స్వాగతం పలికిన ముఖ్యమంత్రి ఆతర్వాత స్థానిక శాసనసభ్యులను పరిచయంచేశారు. ఈసందర్భంగా ప్రదాని మోదీకి కేఈ నమస్కరించి పరిచయం చేసుకున్నారు. ప్రదాని మోదీ కర్నూలు పర్యటన ప్రాంతీయ అభివృద్ధికి కొత్తఉత్తేజాన్ని అందిస్తుందన్న ఆశాభావాన్ని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ఆంధ్రజ్యోతితో వెలుబుచ్చారు.



ప్రధాని సభలో జాతీయ జెండాలతో పాల్గొన్న పరిటాల సునీత, టీడీపీ ఆలూరు ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, కప్పట్రాళ్ల బుజ్జమ్మ



దేవనకొండ నుంచి బస్సులో వెళ్తున్న నాయకులు, ప్రజలు



ఆస్పరి: కర్నూలుకు తరలివెళ్తున్న టీడీపీ నాయకులు

## వేదవతి నదిపై వంతెన నిర్మిస్తాం

బళ్లారి ఎంపీ తుకారాం



మాట్లాడుతున్న బళ్లారి ఎంపీ తుకారాం

హాలహర్వి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): గూళ్యం సమీపంలో ప్రవహిస్తున్న వేదవతి నదిపై వంతెన నిర్మించే బాధ్యత తామే తీసుకుంటున్నామని బళ్లారి ఎంపీ తుకారాం తెలిపారు. మండలంలోని గూళ్యం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. పుణ్యక్షేత్రమైన గాదిలింగేశ్వరస్వామి దేవాలయానికి లక్షలాది మంది కర్ణాటక, ఆంధ్ర ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్నారన్నారు. వర్షాకాలంలో వేదవతి నది ఉధృతంగా ప్రవహించడం వల్ల అనేకమంది ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్రంలో వేదవతి నది వంతెనకు నిధులు మంజూరు చేసి ఉగాదికి భూమి పూజ కచ్చితంగా చేసి తీరుతామన్నారు. ఎంపీ నిధులతో పాటు బళ్లారి రూరల్, కంప్లీ, సండూరు నియోజకవర్గాల ఎమ్మెల్యేల నుంచి నిధులు ఈ వంతెనకు మళ్లిస్తామన్నారు. మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం అభివృద్ధికి కూడా సహకరిస్తామన్నారు. ఇప్పటికే హోస్పేట్ నుంచి చత్రగుడి సరిహద్దు వరకు నేషనల్ హైవే రోడ్డు నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. అనంతరం కంప్లీ ఎమ్మెల్యే గణేశ్ మాట్లాడుతూ ఈ వంతెన నిర్మాణం పూర్తయితే తన ప్రాంత గ్రామ ప్రజలకు రవాణా సమస్యలు ఉండవని, వంతెన పూర్తి చేసి గూళ్యం నుంచి బళ్లారి పట్టణానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని అన్నారు. దీని ద్వారా విద్య, వైద్యపరంగా అన్ని రంగాల్లో ఇబ్బందులు ఉండవన్నారు. ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ గూళ్యంకు రావడం వల్ల కర్ణాటక ప్రజాప్రతినిధులు అనేక మంది తరలివచ్చారు. దీంతో అక్కడ నేతల సందడి కనిపించింది. సండూరు ఎమ్మెల్యే అన్నపూర్ణమ్మ, బళ్లారి నగర మేయర్ ముండ్లూరు సతీశ్, పంచాయతీరాజ్ శాఖ ఎండీ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పప్పుశనగ విత్తనాలు ఇవ్వాలి

మద్దికెర, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రబీలో రైతులు సాగు చేసుకునేందుకు అదనంగా పప్పుశనగ విత్తనాలు ఇవ్వాలని మండల సీపీఐ కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శి పెరవలి సుధాకర్ కోరారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం మండలానికి మంజూరు చేసిన విత్తనాలు నిల్వ లేవన్నారు. రైతులు ఇబ్బందులకు గురవుతున్నారనీ, జిల్లా అధికారులు అదనంగా మరో వేయి క్వింటాళ్లు మంజూరు చేయాలన్నారు. అలాగే రైతులకు 50 కిలోలు అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ఏడాది రైతుల వద్ద విత్తనాలు నిల్వ లేకపోవడం వల్ల ఈ ఏడాది ఎంతో అవసరమైందన్నారు.

## రుణాలు సకాలంలో చెల్లించాలి

మద్దికెర, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మద్దికెర సహకార సంఘంలో రుణాలు ఇప్పించుకున్న రైతులు సకాలంలో చెల్లించి మండల అభివృద్ధికి కృషి చేయాలని సొసైటీ చైర్మన్ ఎడవలి ఆనంద్, సీఈవో నాగరాజు కోరారు. గురువారం స్థానిక సహకార సంఘంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు నేతృత్వంలో సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సొసైటీలో రైతులతో పాటు వ్యాపార రంగాల వారికి కూడా రుణాలు ఇస్తున్నామన్నారు. సహకార సంఘంలో మీ డబ్బులను డిసాజిట్ చేసుకోవాలని, వడ్డీ శాతాన్ని కూడా పెంచడం జరిగిందన్నారు. బంగారు రుణాలపై 8.5 శాతం రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక గ్రాము బంగారుకు రూ.7,500ల వరకు అప్పు ఇస్తామన్నారు. సహకార సంఘాన్ని బలోపేతం చేసేవిదంగా ముందుకు తీసుకెళ్తామన్నారు.డైరెక్టర్లు చిన్న పెద్దయ్య, నుగ్గలప్ప ఉన్నారు.

## ఉల్లికి గిట్టుబాటు ధర కల్పించాలి

తుగ్గలి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఉల్లికి గిట్టుబాటు ధర కల్పించాలని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు గిట్టా నగేష్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గిట్టా లక్ష్మీదేవి అన్నారు. గురువారం మండల పరిధిలోని జి.ఎర్రగుడిలో వారు మాట్లాడుతూ ఈ ఏడాది సాగు చేసిన ఉల్లి, టమోటా మిర్చి పంటలు తదితర పంటలు అధిక వర్షాలతో కుల్లిపోయాయనీ, వాటిని సాగు చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం అందించాలన్నారు. అలాగే రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## వ్యవసాయ కూలీల వలసబాట



వలస వెళ్తున్న హాలహర్వి మండలం విరుపాపురం గ్రామానికి చెందిన తల్లిదండ్రులు, విద్యార్థులు, చిన్నారులు

ఆలూరు రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో వ్యవసాయ కూలీలు వలసబాట పట్టారు. ఈ ప్రాంతంలో దసరా తర్వాత పత్తి కోత అయిపోవడంతో పనులు లేక కూలీలు పిల్లలతో సహా వలసలు వెళ్లారు. తల్లిదండ్రులతో కలిసి వలస వెళ్లడంతో పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం తగ్గింది. అధిక వర్షాల వల్ల పత్తి, ఉల్లి పంటలకు నష్టం వాటిల్లింది. పెట్టుబడులు పెట్టిన పంటకు నష్టం వాటిల్లింది. పల్లెల్లో వ్యవసాయ కూలీలకు పనులు లేక వలసబాట పడుతున్నారు అధికారులు స్పందించి వలసల నివారణకు స్థానికంగా ఉపాధి పనులు కల్పించేలా చూడాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

ఆదోని అగ్రికల్చర్ , అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : జూన్ మాసంలో బదిలీలు పొంది అదే పాఠశాలలో డిప్యూటేషన్ పనిచేస్తున్న ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అకాడమీ కమిటీ సభ్యుడు మహాదేవప్ప కోరారు. గురువారం మండల విద్యాశాఖ అధికారులు భూపాల్ రెడ్డి, శ్రీనివాసులను కలిసి ఎస్‌టీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్సీలో కొత్త ఉపాధ్యాయులు వచ్చారని 8 ఏళ్లగా ఒకే స్టేషన్‌లో పనిచేసి తిరిగి అక్కడ రిలీవర్ రాక ఆగిపోయారని వారిని బదిలీ పొందిన పాఠశాలకు పంపాలన్నారు. ఉద్యోగి ఐడీ, సీఎఫ్ఎంఎస్ఐడీ, క్రియేట్ చేసి జీతాలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయుల సర్వీస్ రిజిస్టర్‌లను అప్‌డేట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి సుంకన్న, మండల కార్యదర్శి సుధాకర్, రామ్మోహన్ రెడ్డి, భాస్కర్, సూర్యుడు, ఆంజనేయ, లక్ష్మణ, రామాంజినేయులు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మాస్టర్ ప్లాన్ అమలు చేయరా?



మాట్లాడుతున్న నూర్ అహ్మద్

ఆదోని టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారం మాస్టర్ ప్లాన్ అమలు తోనే సాధ్యమవుతుందని ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కన్వీనర్ నూర్ అహ్మద్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గతంలో మంజూరైన మాస్టర్ ప్లాన్‌ను సకాలంలో అమలుపరచని కారణంగా దాని కాలపరిమితి ముగిసిందని అన్నారు. ప్రస్తుతం అమలులోకి వచ్చిన కొత్త మాస్టర్ ప్లాన్‌ను అయినా అమలు చేస్తే పెరిగిన జనాభాకు తగ్గట్టుగా రహదారుల విస్తరణ జరిగే అవకాశం ఉందన్నారు. పట్టణ పొలిమేరలో తుంగభద్రలో లెవెల్ కెనాల్ పోతున్నా బసాపురం చెరువులో నీరు నింపుకొనే పరిస్థితి లేదని విమర్శించారు. చెరువు గట్టుకు ఉన్న సీసీ పగుళ్ళు ఏర్పడిన కారణంగా చెరువులో నీరు నిలువ చేసుకొనే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రధాన సమస్యలపై మునిసిపల్ అధికారులకు ఆర్‌టీఐ కింద సమాచారం కోరడం జరిగిందన్నారు. నాయకులు నరేంద్ర యాదవ్, నాగరాజ్ పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

ఆదోని అగ్రికల్చర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని జీవనజ్యోతి వృద్ధాశ్రమంలో బసరుకోడు గ్రామానికి చెందిన చైతన్య కృష్ణ వైష్ణవి దంపతులు గురువారం వృద్ధులకు అన్న దానం చేసి. వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఆశ్రమ నిర్వాహకుడు విక్టర్ పాల్ కృతజ్ఞతలు పాల్గొన్నారు. బంధువులు గోపినాథ్, బాలకృష్ణ, రమా బాయి, చంద్రమ్మ, ప్రేమ్ కుమార్, నెట్టేకల్ మహేష్ పాల్గొన్నారు.

## బంగారు పల్లకిలో మృత్తిక బృందావనం



బంగారు పల్లకిలో రాఘవేంద్రులు

మంత్రాలయం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య రాఘవేంద్ర స్వామి మృత్తిక బృందావనం బంగారు పల్లకిలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. రాఘవేంద్రస్వామి సజీవ సమాధి పొందిన గురువారం ఆశ్వయుజ కార్తీక దశమి శుభదినాన్ని పురస్కరించుకుని మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల ఆశీస్సులతో మఠం అర్చకులు బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాఘవేంద్రస్వామి బృందావన ప్రతిమను స్వర్ణపల్లకిలో అధిష్టించి శ్రీమఠం ప్రాంగణం చుట్టూ అంగరంగా వైభవంగా ఊరేగించారు. వివిధ రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున వచ్చిన భక్తుల జయధ్వనుల మధ్య స్వర్ణ పల్లకి ఊరేగుతున్న దృశ్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం మఠం దివాన్ శ్రీనాథ్ ఆచార్ ఊంజలసేవ నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలిరావడంతో మంత్రాలయం జనసంద్రమైంది. దీంతో పూజాసామగ్రికి డిమాండ్ పెరిగింది. పూజ సామగ్రి దుకాణాలు జనంతో నిండిపోయాయి.

### నేడు ఏకాదశి.. పూజలు బంద్

మంత్రాలయం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో శుక్రవారం ఏకాదశి సందర్భంగా బృందావనానికి నిత్యం జరిగే అభిషేకాలు, అలంకరణ, నిత్య అన్నదానం, రథోత్సవాలు ఊరేగింపు, పరిమళ ప్రసాదం, టెంకాయ కొట్టడం బంద్ చేస్తారు. పీఠాధిపతులు సుబుధేంద్ర తీర్థుల ఆశీస్సులతో కేవలం బృందావనానికి నిర్మల విసర్జనం అలంకరణ లేని రాఘవేంద్రస్వామి నిజ బృందావనానికి భక్తులు దర్శించుకునే అవకాశం మాత్రమే శ్రీమఠం అధికారులు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు, పండితులు, అర్చకులు, శ్రీమఠం ఉద్యోగులు ఉపవాసం పాటిస్తారు.

## రాఘవేంద్రుని సేవలో ప్రముఖులు



శ్రీమఠంలో విద్యుత్ శాఖ మంత్రి, ఏడుగురు ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జి

మంత్రాలయం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం ఏపీరాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు, గిద్దలూరు, తణుకు, మర్కాపురం, కందుకూరు, కనిగిరి, రాయదుర్గం ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్ రావు, ముత్తుమాల అశోకరెడ్డి, రాధాకృష్ణ, కందుల నారాయణరెడ్డి, నాగేశ్వరరావు, ఉగ్రనరసింహారెడ్డి, కాల్వ శ్రీనివాసులు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు. వీరికి మహాముఖ ద్వారం వద్ద వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య మఠం ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, వెంటేష్ జోషి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి విశేష పూజలు చేశారు. బంగారు పల్లకి ఊరేగింపులో పాల్గొని తరించారు. అనంతరం మఠం దివాన్ శ్రీనాథ్ ఆచార్ మెమెంటో, శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మంచాలసింగిల్ విండో అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, రాకేష్ రెడ్డి, ఎంపీటీసీ మేకల వెంకటేష్, టీడీపీ నాయకులు బెస్త పవన్ కుమార్, అనంతపురాణిక్, వ్యాసరాజార్, జయతీర్థ ఆచార్, మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్, మల్లికార్జున స్వామి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

**మంత్రాలయంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు...**

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గురువారం రాత్రి మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చారు. ఆయనకు అబోడే త్రీస్టార్ హోటల్ వద్ద టీడీపీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి, మండల కన్వీనర్ పన్నగ వెంకటేశ్వర్లు, మంచాల సింగిల్ విండో అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, రాకేష్‌రెడ్డి, ఎంపీటీసీ మేకల వెంకటేష్, బెస్త పవన్‌కుమార్, చిన్నభీమాలు శాలువకప్పి, బోకే ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. గురువారం రాత్రి అబోడే గెస్ట్‌హౌస్‌లో బస చేసి శుక్రవారం ఉదయం గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్ర స్వామి మూల నిజ బృందావనానికి విశేష పూజలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో సున్నం రామకృష్ణ, చాకలి రాఘవేంద్ర, అలాం బాషా, భీమిరెడ్డి, భూదిరెడ్డి, నాగరాజు, మల్లికార్జున స్వామి, తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు స్వాగతం పలుకుతున్న జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, నాయకులు

## వేదవతి నదిపై వంతెన నిర్మిస్తాం

**బళ్లారి ఎంపీ తుకారాం**

హాలహర్వి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): గూళ్యం సమీపంలో ప్రవహిస్తున్న వేదవతి నదిపై వంతెన నిర్మించే బాధ్యత తామే తీసుకుంటున్నామని బళ్లారి ఎంపీ తుకారాం తెలిపారు. మండలంలోని గూళ్యం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. పుణ్యక్షేత్రమైన గాదిలింగేశ్వరస్వామి దేవాలయా నికి లక్షలాది మంది కర్ణాటక, ఆంధ్ర ప్రజలు రాకపోకలు కొనసాగిస్తు న్నారన్నారు. వర్షాకాలంలో వేదవతి నది ఉధృతంగా ప్రవహించడం వల్ల అనేకమంది ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్రంలో వేదవతి నది వంతెనకు నిధులు మంజూరు చేసి ఉగాదికి భూమి పూజ కచ్చితంగా చేసి తీరుతామన్నారు. ఎంపీ నిధులతో పాటు బళ్లారి రూరల్, కంప్లీ, సండూరు నియోజకవర్గాల ఎమ్మెల్యేల నుంచి నిధులు ఈ వంతెనకు మళ్లిస్తామన్నారు. మంత్రాల యం రాఘవేంద్రస్వామి మఠం అభివృద్ధికి కూడా సహకరిస్తామన్నారు. ఇప్పటికే హొస్పేట్ నుంచి ఛత్రగుడి సరిహద్దు వరకు నేషనల్ హైవే రోడ్డు నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. అనంతరం కంప్లీ ఎమ్మెల్యే గణేశ్ మాట్లాడుతూ ఈ వంతెన నిర్మాణం పూర్తయితే తన ప్రాంత గ్రామ ప్రజలకు రవాణా సమస్యలు ఉండవని అన్నారు. సండూరు ఎమ్మెల్యే అన్నపూర్ణమ్మ, బళ్లారి నగర మేయర్ ముండ్లూరు సతీశ్, పంచాయతీరాజ్ శాఖ ఎండీ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ

# ప్రధాని సభకు తరలిన జనం

● ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల నుంచి మోదీ సభకు...
● పల్లెలు, పట్టణాల నుంచి అత్యధికంగా వెళ్లిన నాయకులు, కార్యకర్తలు

**కర్నూలులో జరిగే ప్రధాని నరేంద్ర మోదీ 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' బహిరంగ సభకు జనం భారీగా తరలివెళ్లారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, మోదీ అభిమానులు, ప్రజలు తం డోపతండాలుగా తరలివెళ్లారు. ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల నుంచి ఆయా పార్టీల నాయకులు, కార్య కర్తలు ప్రజలకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.**



మంత్రాలయం మండలంలోని మాధవరంలో మోదీసభకు వెళ్లే బస్సులను జెండాఊపి ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు రఘునాథరెడ్డి, రాజారెడ్డి, ఎస్ఎం గోపాల్‌రెడ్డి

ఎమ్మిగనూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కర్నూలులో జరిగే ప్రధాని నరేంద్ర మోదీ 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' బహిరంగ సభకు జనం భారీగా తరలివెళ్లారు. ఎమ్మిగనూరు పట్టణం, నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జనం, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వెళ్లారు. మోదీతో పాటు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సభకు ఎమ్మిగనూరు నుంచి బస్సుల్లోను, ప్రవేటు వాహనాల్లోను గ్రామాలు, పట్టణంలోని వార్డుల నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు నాయకుల ఆధ్వర్యంలో కర్నూలుకు పెద్దఎత్తున తరలివెళ్లారు. దాదాపు 25 వేల మందికి పైగా తరలి వెళ్లినట్లు నాయకులు తెలిపారు.

**నిత్యావసర సరుకులతో మోదీ చిత్రపటం**

నిత్యావసర సరుకులపై జీఎస్టీని తగ్గించినందుకు గాను టీడీపీ ఎమ్మిగనూరు పట్టణ కమిటీ అధ్యక్షుడు మాచాని మహేష్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులతో రూపొందించిన ప్రధాని మోదీ చిత్రపటాన్ని రూపొందించారు. ఆ చిత్రపటాన్ని మోదీ సభకు తీసు కొచ్చారు. దాన్ని ప్రధానికి అందజేయాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి దగ్గరకు పట్టణ కమిటీ నాయకులు తీసుకెళ్లారు.

**ఎమ్మెల్యేలు, మంత్రులతో మంత్రి లోకేశ్ సెల్ఫీ**

కర్నూలులో జరిగిన ప్రధాని సభ దగ్గర ఉమ్మడి కర్నూలు జిల్లా ఎమ్మెల్యేలు, రాష్ట్ర మంత్రులు, టీడీపీ జాతీయ కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యేలు బీవీ జయనాగేశ్వర రెడ్డి, కేఈ శ్యాంబాబు, భూమా అఖిల ప్రియ, దస్తగిరి, ఎంపీ బైరెడ్డి శబరి, మంత్రులు పయ్యావుల కేశవ్, టీజీ భరత్‌లతో మంత్రి నారా లోకేశ్ సెల్ఫీ తీసుకోవడంతో వారిలో ఆనందరం వెల్లివిరిసింది. దీంతో ఎమ్మెల్యే వారిని అభినందించారు.

**పెద్దకడబూరు /ఎమ్మిగనూరు రూరల్:** పెద్దకడబూరులోని టీడీపీ రైతు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రమాకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలం నుంచి తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు బయలు దేరారు. దాదాపుగా 200 పైగా బస్సుల్లో తరలి వెళ్లారు. మండల పరిధిలోని చిన్నతుంబళం, దొడ్డిమేకల, గంగులపాడు, బసలదొడ్డి, మురవణి గ్రామాల నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు వెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఏపీ రాష్ట్ర బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ బాబురావు, సింగిల్ విండ్ చైర్మన్లు మీసేవ ఆంజినేయులు, మీసేవ నరసప్ప, వీరేష్ గౌడ్, మండల అధ్యక్షుడు మల్లికార్జున, మండల ప్రధాన కార్యదర్శి మోత్రు రామాంజినేయులు, సత్యన్న గౌడ్ పాల్గొన్నారు. అలాగే ఎమ్మిగనూరు మండలంలోని కోటేకల్, గుడికల్, చెన్న పురం,సోగనూరు వంటి గ్రామాల నుంచి పెద్ద ఎత్తున జనం తరలి వెళ్లారు.

**నందవరం:** ప్రధాని మోదీ భకు టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాయి మాదవరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. టీడీపీ రాష్ట్ర నాయకులు డీవీ రాముడు, లచ్చప్ప నాయుడు, కార్యకర్తలు బస్సుల్లో బయలు దేరారు. ఈ సందర్భంగా దేశాయి మాట్లాడుతూ మండలం నుంచి 5000 మంది తరలి వెళ్లారని, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్ని సదుపాయాలు కల్పించారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటేశ్వర్లు, ఈరన్న, గడంగం నరసింహులు, తిమ్మప్ప, గట్టాల రంగన్న తదితరులు పాల్గొన్నారు.

**గోనెగండ్ల:** మండలం నుంచి వందలాది మంది కూటమి నాయకులు, కార్యకర్తలు మోదీ సభకు బయలుదేరారు. జీఎస్టీ గురించి వివరిస్తూ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కర్నూలు మోదీ సభకు బయలు దేరి వెళ్లారు.

**మంత్రాలయం:** మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం మండలాల నుంచి 130 బస్సులు, 130 ప్రత్యేక వాహనాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తరలివెళ్లారు. గురువారం ఉదయం మాధవరంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘ వేంద్రరెడ్డి, మంచాల సింగిల్ విండో అధ్యక్షుడు రామ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ రఘునాథరెడ్డి, రాకేష్ రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర ఐక్య వాల్మీకి పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు బీ.లక్ష్మన్న, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, ఆయా మండలాల ఎంపీడీవోలు డిప్యూటీ ఎంపీడీవోలు, వెలుగు ఏపీఎంలు, ఉపాధి ఏపీవోలు, ఐసీడీఎస్, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ ఉద్యోగుల సంయుక్త ఆధ్వర్యంలో జనం భారీ గా తరలివెళ్లారు. పార్టీ నాయకులు వారికి అల్పాహారం, భోజ నం, పండ్లు, తాగునీరు అందించారు. మంత్రాలయం నియోజకవర్గంలోని టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఎస్ఎం గోపాల్‌రెడ్డి, బసలదొడ్డి మల్లికార్జున, పల్లిపాడు రామిరెడ్డి, సురేష్ నాయుడు, రాజారెడ్డి, ఉలిగయ్య, చావిడి వెంకటేష్, మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, బ్రాహ్మణ సంక్షేమ సంఘం డైరెక్టర్ బాబురావు, రమాకాంత్‌రెడ్డి, సాయిబాబ, వెంకటపతిరాజు, అయ్యన్న, పల్లిపాడు ముత్తురెడ్డి, నర్సిరెడ్డి, బెస్త పవన్‌కుమార్, ఎంపీటీసీ మేకల వెంకటేష్, వగరూరు పవన్‌కుమార్‌రెడ్డి, గోపాల్, డీసీ తిమ్మప్ప, చా పలనగేష్, నాయకుల సమక్షంలో పెద్దఎత్తున తెలుగు తమ్ముళ్ల, జనసైనికులు, బీజేపీ కార్యకర్తలు తరలివెళ్లారు. మోదీ నోటి నుంచి తొలిసారిగా మంత్రాలయం గురు శ్రీరామవేంద్రస్వామిని గుర్తు చేసు కుని స్వామి ఆశీస్సులు కోరిన సందర్భంలో మంత్రాలయం నియో జకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు ఈలలు, కేరింతలతో సభాప్రాం గణాన్ని మార్మోగించారు.




మంత్రాలయం నుంచి..



నందవరంలో జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాయి



నిత్యావసర సరుకులతో తయారు చేసిన మోదీ చిత్రపటాన్ని ఎమ్మెల్యే బీవీకి అందజేస్తున్న మాచాని మహేష్



గోనెగండ్ల మండలం పెద్దనేలటూరు నుంచి కర్నూలుకు వెళ్తున్న టీడీపీ నాయకులు



పెద్దకడబూరు: మోదీ సభకు బయలు దేరిన తెలుగు తమ్ముళ్లు




ఎమ్మిగనూరు నుంచి ప్రధాని సభకు భారీగా తరలివెళ్తున్న టీడీపీ నాయకులు, మహిళలు

## మున్సిపల్ అధికారులూ... కాస్త పట్టించుకోండి సారూ..

● రహదారులపై వీధి పశువులు ● ఆందోళనలో వాహనదారులు

ఎమ్మిగనూరు టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : వీధి పశువులు ఎమ్మిగనూరు పట్టణ రహదారులపై అడ్డంగా ఉండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధి పశువుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూ వస్తోంది. దీంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా పట్టణంలోని బస్టాండ్ రోడ్డు, శివ సర్కిల్, సోమప్ప సర్కిల్, గోనెగండ్ల సర్కిల్, సంత మార్కెట్, ట్యాంక్ బండ్ రోడ్డు, శ్రీనివాస థియేటర్ సర్కిల్, తేరుబజార్‌లలో వీధి పశువులు రోడ్డుకు అడ్డంగా పడుకుని ఉండడం వల్ల వాహనాదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో తరచూ ట్రాఫిక్ సమస్య ఏర్పడుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. సంత మార్కెట్, అంబేడ్కర్ సర్కి ల్‌లో అయితే నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలు కావడంతో ఆటోలు, లారీలు, కారులు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. వీధి పశువులు పోట్లాటకు దిగుతుండడంతో ఆ సమయంలో పాదచారులు, వాహనాదారులపై పడి కాళ్లు, చేతులు విరగొట్టుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. మునిసిపల్ అధికారులు వీధి పశువులను గోశాలకు తరలించడంలో నిర్లక్ష్యం వహించడం సరి కాదని, రోజురోజుకు వీధి పశువుల సంఖ్య పెరుగుతుండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



ఎమ్మిగనూరు: శ్రీనివాస సర్కిల్‌లో రోడ్డుకు అడ్డంగా పశువులు



వైఎస్ఆర్ సర్కిల్‌లో రోడ్డుపై పడుకున్న పశువులు

## పొట్టకూటి కోసం పోయి..

గోనెగండ్ల, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కడు పేదరికం.. సొంతూర్లో కూలి పనులు కరువయ్యాయి. కుటుంబ పోషణ కష్టమైంది. ఎన్నాళ్లని పస్తులుండి కాలం వెల్లదీస్తాం అనుకున్నారు.. అంతే.. ఇంటిల్లిపాదీ మూటాముల్లె సర్దుకుని పరాయి గ్రామానికి వలస వెళ్లారు. వివరాలు ఇవీ... గోనెగండ్ల గ్రామానికి చెందిన వలస కూలీ బెళగల్ నాగేష్ (50) వనపర్తి జిల్లా కొత్తకోట లో బతకు తెరువుకు వెళ్లి బుధవారం సా యంత్రం గుండెపోటుతో మృతి చెందాడు. నాగేష్‌కు భార్య జయమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. సొంత పొలం లేక పోవడంతో కూలి పనులు చేస్తూ జీవనం సాగించే వారు. అయితే సొంత గ్రామంలో పనులు లేక పోవడంతో గత 20 రోజుల క్రితం గోనెగండ్ల నుంచి వనపర్తి జిల్లా కొత్త కోటకు పత్తిని తీసేందుకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాడు. బుధవారం పొలంలో పత్తిని తీస్తుండగా గుండె పోటు వచ్చింది. దీంతో అక్కడిక్కడే కుప్పకూలి పోయాడు. దీన్ని నమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. గురువారం దహన సంస్కారాలు చేశారు.



మృతిచెందిన నాగేష్

## విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు విన్నవించారు. గురువారం మంత్రాలయం అబోడే హోటల్లో ఆయన మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులు లేని కారణంగా రైతులు వలసలు వెళుతున్నారని, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం, 133 కేవీ విద్యుత్ వైర్ల మార్పు, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఇళ్లపై ఉన్న విద్యుత్ తీగల తొలగింపు తదితర సమస్యలను వివరించారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రాలయం, కౌతాళం, పెద్దకడబూరు, కోసిగి మండలాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించి మంత్రాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చే యాలని కోరారు. సాగు, తాగునీటి పథకాలు సక్రమంగా నడిపించాలని కోరారు. టీడీపీ సీనియర్ నేత, మంచాల సింగిల్‌విండో అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ యువనాయకుడు రాకేష్ రెడ్డి, ఎంపీటీసీ మేకల వెంకటేష్, టీడీపీ నా యకులు బెస్త పవన్‌కుమార్, గుర్నింటి భీమిరెడ్డి, నాగరాజు మంత్రికి రాఘవేంద్ర స్వామి చిత్రపటం, శాలువతో సత్కరించారు.



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి